APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

సంపుటి :01 సంచిక : 135 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ సోమవారం-25 - మే - 2026

Published From : 'Anantapuram, Kurnool ,VishakaPatanam, East Godavari, , , Guntur, Prakasam, Nellore, ,, Kadapa, THIRUPATHI

ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారీగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 'జీరో'నే



వైఎస్ కుటుంబ రక్త చరిత్ర తెలిసే.. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారన్న నారాయణ

స్వచ్ఛ భారత్ నిధులను కూడా గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ

ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడు కార్యక్రమం జరుగుతుందన్న మంత్రి

అమరావతి : వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవరిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలుసని, జగన్ అండ్ కో మిగతా..2లో

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ



శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 30 గంటల సమయం

బాట గంగమ్మ ఆలయం వరకు చేరిన క్యూలైన్లు

నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు

నిన్న శనివారం 97 వేల మందికి పైగా స్వామివారి దర్శనం

అమరావతి : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూలైన్లు బయటకు ఏకంగా బాట గంగమ్మ ఆలయం వరకు పొడిగించారు. మిగతా..2లో

## జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది




- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్న అంబటి
- అందుకే చంద్రబాబు వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శ
- చంద్రబాబు, లోకేష్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ

అమరావతి : కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

## అగ్నిగుండంలా రాష్ట్రం

# వడదెబ్బతో 16 మంది మృతి

## ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురవుతున్న ప్రజలు

- వివిధ ప్రాంతాల్లో 16 మంది మృతి
- విశాఖపట్నం ఏయూ క్యాంపస్ నివేదిక
- డిశా - ఉత్తర ఆంధ్ర వరకు విస్తరించి ఉన్న ఉపరితల ద్రోణి



అమరావతి : మే నెల చివరికి వస్తున్నా ఎండ తీవ్రత ఇంకా తగ్గుముఖం పట్టడంలేదు. వేడి సెగకు రాష్ట్రం అగ్ని గుండంలా మారింది. 2015, 2023వ సంవత్సరాల మాదిరి ఈ ఏడాది సైతం ఎల్ నినో ప్రభావం ఉండటం మూలంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడిగాలులు ఎక్కువగా రావడంతో ఉక్కపోత అధికమవుతోంది. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన అత్యవసరమైతేనే ప్రజలు బయటికి వెళ్లేందుకు ఆసక్తి చూపించడం లేదు. అయినా ఎండ వేడికి తట్టుకోలేని ప్రజలు వడదెబ్బకు గురవుతున్నారు. అలానే ప్రాణాలు కోల్పోతున్నారు. వివిధ ప్రాంతాల్లో వడదెబ్బతో 16 మంది మృతి మిగతా..2లో

## ఏపీ సాంప్రదాయ హస్తకళలకు ఏఐ సాయంతో డిజిటల్ హంగులు

- ★ ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ హస్తకళలకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు
- ★ కూటమి ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాంకేతికతను రంగంలోకి దించింది.




అమరావతి, మే 24: ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ హస్తకళలకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధ) సాంకేతికతను రంగంలోకి దించింది.

## దద్దరిల్లిన ఉక్రెయిన్ రాజధాని.. యుద్ధ రంగంలోకి 'ఒరేశ్నిక్' హైపర్‌సోనిక్ మిస్సైల్!




- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మరోసారి అత్యంత భయంకరమైన 'ఒరేశ్నిక్' హైపర్‌సోనిక్ మిస్సైల్ ఎంట్రీ ఇచ్చింది.
- ఉక్రెయిన్ రాజధాని కీవ్ దాని చుట్టుపక్కల ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని రష్యా చరిత్రాత్మకమైన భారీ వైమానిక దాడికి దిగింది.

### అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై

## చర్చలు జరుగుతున్నాయి

- సంయుక్త మీడియా సమావేశం నిర్వహించిన అమెరికా, భారత్ విదేశాంగ మంత్రులు
- ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందన్న జైశంకర్



ఢిల్లి : అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. త్వరలోనే అమెరికా బృందం భారత్‌కు రాబోతోందని వెల్లడించారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందని, 140 కోట్ల భారతీయుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. "రక్షణ, భద్రతా సహకారం విషయానికి వస్తే, 10 ఏళ్ల ప్రధాన రక్షణ భాగస్వామ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ఇటీవల పునరుద్ధరించాం. సమగ్రమైన జలాంతర్గత డొమైన్ అవగాహన రోడ్‌మ్యాప్‌పై కూడా సంతకాలు జరిగాయి. రక్షణ రంగంలో ముందుకు సాగే క్రమంలో 'మేక్ ఇన్ ఇండియా' విధానాన్ని, ఇటీవలి సంఘర్షణల నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన ప్రాముఖ్యంపై చర్చించాము. ఆర్థిక రంగంలో పరస్పర, ఉభయ ప్రయోజనకరమైన వాణిజ్యానికి సంబంధించిన మధ్యంతర ఒప్పందం తుది ముసాయిదాను త్వరగా ఖరారు చేయడంపైనా మాట్లాడాము. మిగతా..2లో

### లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో

## పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు'

- నీట్ -యూజీ పేపర్ లీక్ పై ప్రధాని మోదీ మౌనంపై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్

### నీట్ పేపర్ లీక్ పై రాహుల్ గాంధీ ఫైర్



ఢిల్లి : నీట్ -యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్ లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, మిగతా..2లో

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం




- జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం
- రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల
- పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్: తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి

## మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు

# పూర్తి కావాలి..

- గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని,
- వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు .
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు.

ఢిల్లి : ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో మిగతా..2లో

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

### ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి



- జగన్ తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్
- ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి
- ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు
- పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు

హైదరాబాద్: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది

సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే భయం చంద్రబాబుకు పట్టుకుందని, అందుకే నిరంతరం వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబానికి పులివెందులలో ఎన్నడూ ఓడిపోయిన చరిత్ర లేదని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు నియంతలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, అధికారంలోకి వచ్చాక రూ.3.5 లక్షల కోట్లు అప్పు తెచ్చిన కూటమి ప్రభుత్వం ఆ నిధులతో రాష్ట్రానికి ఏం చేసిందని అంబటి ప్రశ్నించారు. వైసీపీని తిట్టడం తప్ప వీరికి పాలన చేతకావడం లేదన్నారు. రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధర లేదని... మొక్కజొన్న ధరలపై ప్రశ్నిస్తే గోడౌన్లపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యుద్ధాల నెపంతో పెరిగిన నిత్యావసరాల ధరలను తగ్గించి ప్రజలపై భారం పడకుండా చూసే కనీస ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయడం లేదని, చంద్రబాబు, లోకేష్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

## లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు'

22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్పడంపై కాకుండా, తప్పించుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్ లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం."

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది! నీట్ పేపర్ లీక్ కు నిరసనగా ఎన్ ఎస్ యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్ లో పాదయాత్ర నిర్వహించారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది. "మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో జరుగుతున్న ఈ చలగాటాన్ని మేము ఎంత మాత్రం సహించం. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి."

**- కాంగ్రెస్ పార్టీ ఎక్స్ పోస్ట్**

విద్యార్థుల కలలపై దాడి! నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ ఎస్ యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్ -యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్ తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్ కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

### రీ-నీట్

మే 3న నిర్వహించిన నీట్ -యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ అయ్యిందని మొదట్లో వార్తలు వచ్చాయి. దీనితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ) ఆ ఆరోపణలను పరిశీలించి, పేపర్ లీక్ అయినట్లు ధ్రువీకరించి మే 12న పరీక్షను రద్దు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్ కూడా గెస్ పేపర్లు బయటకు వెళ్లాయని అంగీకరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్ ఎన్ టీఏ జవాబుదారీతనాన్ని సమర్థిస్తూనే, జూన్ 21న రీ-టెస్ట్ పెడతామని ప్రకటించారు. ఎలాంటి తప్పులు, అక్రమాలకు తావులేకుండా 100 శాతం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి పేపర్ లీక్ లాంటివి జరగకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. కాగా, నీట్ పేపర్ లీక్ అయిన నేపథ్యంలో, ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఎయిమ్స్-ఢిల్లీకి అప్పగించాలనే డిమాండ్లు కూడా వెల్లువెత్తాయి.

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 30 గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు, వారాంతం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. రద్దీ తీవ్రతకు అనుగుణంగా టీటీడీ అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. టీటీడీ గణాంకాల ప్రకారం, నిన్న మే 23వ తేదీ శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 97,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 57,780 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజున శ్రీవారి హుండీకి రూ. 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

## దద్దరిల్లిన ఉక్రెయిన్ రాజధాని.. యుద్ధ రంగంలోకి 'ఒరేశ్నిక్' హైపర్‌సోనిక్ మిస్సైల్!

ఢిల్లీ : ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించిన వివరాల ప్రకారం.. రష్యా ఏకంగా 90 క్షిపణులు, 600 డ్రోన్లను ఒకేసారి ప్రయోగించి కీవ్‌ను అతలాకుతలం చేసింది. ఈ దాడిలో అణ్వాయుధ సామర్థ్యం గల ప్రాణాంతక 'ఒరేశ్నిక్' హైపర్‌సోనిక్ క్షిపణిని కూడా రష్యా ఉపయోగించడం గమనార్హం. ఈ ఘోర దాడిలో నలుగురు పౌరులు అక్కడికక్కడే మరణించగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శత్రువుల దాడుల ధాటికి వందలాది ఇళ్లు, పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు ధ్వంసమై అగ్నికి ఆహుతయ్యాయని వెల్లడించారు. "కీవ్ నగర చరిత్రలోనే ఇదొక అత్యంత భయంకరమైన రాత్రి. రాత్రంతా పేలుళ్ల శబ్దాలతో నగరం దద్దరిల్లిపోయింది" అని కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో ఆవేదన వ్యక్తం చేశారు. కీవ్‌తో పాటు దానికి 64 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిలా సెర్క్వా పట్టణాన్ని కూడా రష్యా టార్గెట్ చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ధృవీకరించారు. వేసవి కాలం ప్రారంభం కాకముందే ఉక్రెయిన్ ప్రజలను ఇబ్బంది పెట్టాలనే కుట్రతో.. నగరంలోని ప్రధాన నీటి సరఫరా కేంద్రాలను రష్యా ధ్వంసం చేసిందని జెలెన్స్కీ ఆరోపించారు. రష్యా చేస్తున్న ఈ అరాచకాలకు అడ్డుకట్ట వేసేలా అమెరికా, ఐరోపా దేశాలు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### మూడోసారి రంగంలోకి 'ఒరేశ్నిక్'

తమ భూభాగాలపై ఉక్రెయిన్ జరిపిన దాడులకు ప్రతీకారంగానే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ వైమానిక, సైనిక స్థావరాలను నిర్వీర్యం చేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా రష్యా పేర్కొంది. ఈ దాడిలో ఒరేశ్నిక్, ఇస్కాండర్, కింజల్, జిర్కాన్ వంటి విధ్వంసకర క్షిపణులను వాడినట్లు స్పష్టం చేసింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా ఈ 'ఒరేశ్నిక్' హైపర్‌సోనిక్ మిస్సైల్‌ను ఉపయోగించడం ఇది మూడోసారి. ధ్వని కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించే ఈ క్షిపణిని ప్రపంచంలో ఏ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కూడా అడ్డుకోలేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గతంలోనే హెచ్చరించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు... జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు చేసిన ఈ ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# అగ్నిగుండంలా రాష్ట్రం - వడదెబ్బతో 16 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా వేడిగాలుల తీవ్రత కారణంగా శనివారం ఒక్కరోజే వివిధ ప్రాంతాల్లో వడదెబ్బతో 16 మంది చనిపోయారు. ఇందులో పన్నెండు మరణాలు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోనే సంభవించాయి. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం గ్రామానికి చెందిన జల్లా కొండలు (54), కేతనకొండకు చెందిన పఠాన్ నాగుల్మీర (32), కొటికలపూడికి చెందిన మేకా నిర్మల (50), కంచికచెర్లకు చెందిన ఎండీ అబిదున్నీసా (26), మేడికొండలూరు జిల్లా మంద్రూరుపురం నుంచి కడియాల బాలయ్య (94) వడదెబ్బ. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వద్ద వడదెబ్బకు గురై ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి (60) మృతి చెందగా, పెనమలూరు మండలం (కృష్ణా జిల్లా) చోడవరంలో భిక్షపతి (45) మృతి చెందాడు. విజయవాడలోని ఓల్డ్ టౌన్ ప్రాంతంలో రాజకుమారి థియేటర్ సమీపంలో, వరంగల్‌కు చెందిన వి.నరసయ్య (50) వడదెబ్బతో మృతి చెందాడు. వట్టిచెరుకూరు మండలం (గుంటూరు జిల్లా) ముట్లూరులో పడవల బసవయ్య (86) తీవ్ర వేడిమికి



అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచారు. చివరగా, పిడుగురాళ్ల పట్టణంలో (పల్నాడు జిల్లా) దొండేటి వెంకట్రావమ్మ (80), రావికమతం మండలం (అనకాపల్లి జిల్లా) కెబిపి అగ్రహారంలో వికలాంగుడైన గాడిగొయ్యిల సత్యనారాయణ (28) కూడా వడదెబ్బతో మరణించారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం పెదవేగికి చెందిన మారగాని శ్రీనివాసరావు (60), అదే మండలం కొప్పాకకు చెందిన చల్లారి రత్నాలరావు (55) మృతి చెందారు. విశాఖపట్నం ఏయూ క్యాంపస్ నివేదిక ప్రకారం : రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత కొనసాగుతోంది. శనివారం నాడు, కృష్ణా జిల్లాలోని కనుమోలులో గరిష్ట ఉష్ణోగ్రత 45.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లాలోని మకవరపాలెంలో 45.5 డిగ్రీలు నమోదైనట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో విస్తరించి ఉన్న 95 మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదైనట్లు ఆ సంస్థ పేర్కొంది. "ఆదివారం నాడు, 21 మండలాల్లో తీవ్ర వడగాలుల పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. అలాగే 214 మండలాలపై వడగాలుల ప్రభావం ఉంటుందని అంచనా వేశారు. ఆదివారం నాడు ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. ఇంతలో ఛత్తీస్‌గఢ్ ఒడిశా నుంచి ఉత్తర ఆంధ్ర వరకు విస్తరించి ఉన్న ఉపరితల ద్రోణి ప్రభావం ఇంకా కొనసాగుతోంది. దీని ప్రభావంతో, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, పార్వతీపురం మన్యం , అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని అక్కడక్కడ కొన్ని చోట్ల ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ సంస్థ వెల్లడించింది.

# ఏపీ సాంప్రదాయ హస్తకళలకు ఏఐ సాయంతో డిజిటల్ హంగులు

మొదటి పేజీ తరువాయి

హస్తకళారూపాల అమ్మకాలను భారీగా పెంచడమే లక్ష్యంగా లేపాక్షి షోరూమ్‌లలో సరికొత్త ఏఐ వ్యవస్థలను ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి, హస్తకళల శాఖ మంత్రి ఎస్.సవిత ప్రకటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ఈ వినూత్న చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ, సాంకేతికతను ప్రభుత్వ శాఖల్లో అనుసంధానం చేయాలనే సంకల్పంలో భాగంగా హస్తకళల అభివృద్ధి సంస్థ(లేపాక్షి) ఆధునీకీకరణ, పునర్వ్యవస్థీకరణపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం అనంతరం మంత్రి ఈ వివరాలను అధికారికంగా వెల్లడించారు.

### 'తరంగా' కమాండ్ కంట్రోల్ వ్యవస్థ రియల్ టైమ్ పర్యవేక్షణ

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 లేపాక్షి షోరూమ్‌ల నిర్వహణను ఆధునీకీకరిస్తూ 'తరంగా' పేరుతో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర స్థాయి నుంచే అన్ని లేపాక్షి షోరూమ్‌ల రోజువారీ స్టాక్, అమ్మకాల వివరాలను ఈ వ్యవస్థ ద్వారా రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తారు. ఏదైనా షోరూమ్‌లో స్టాక్ తగ్గితే తరంగా వ్యవస్థ వెంటనే అలర్ట్ పంపుతుంది. ఏ ప్రాంతంలో ఏ కళారూపానికి ఎక్కువ డిమాండ్ ఉందో గుర్తించి, దానికి అనుగుణంగా స్టాక్‌ను రీఫిల్ చేస్తుంది. ఎక్కువ అమ్మకాలు జరిగే ప్రధాన షోరూమ్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. ఈ వ్యవస్థ ద్వారా డిమాండ్‌ను ముందే అంచనా వేసి హస్త కళాకారులకు కొత్త ఆర్డర్లను సకాలంలో అందించే వీలు కలుగుతుంది.

### 'కళాక్షి' వాట్సాప్ బోట్ అరచేతిలో హస్తకళల సమాచారం

వినియోగదారులను ఆకట్టుకునేందుకు 'కళాక్షి' పేరుతో ఏఐ ఆధారిత వాట్సాప్ లింక్‌ను ప్రభుత్వం రూపొందించింది. వినియోగదారులు తమ వాట్సాప్ ద్వారానే హస్తకళల వివరాలను తెలుసుకుని, నచ్చిన వస్తువులను ఆర్డర్ చేసుకోవచ్చు. ఆర్డర్ చేసిన వస్తువులను నేరుగా ఇంటికే డోర్ డెలివరీ చేసేందుకు ప్రభుత్వం



ఏర్పాట్లు చేస్తోంది. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో కళారూపాల పూర్తి సమాచారాన్ని, వాటి వెనుక ఉన్న చరిత్రను, ప్రత్యేకతను ఈ ఏఐ టూల్ వివరిస్తుంది. అలాగే సదరు వస్తువును తయారు చేసిన హస్తకళాకారుల వివరాలను కూడా ఇది అందిస్తుంది. 'వినియోగదారుల ఆధునిక అభిరుచులకు అనుగుణంగా లేపాక్షి కేంద్రాలను ఆధునీకరిస్తున్నాం. హస్తకళలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ద్వారా, మన సాంప్రదాయాన్ని నమ్ముకున్న హస్తకళాకారులకు ఆర్థిక భరోసానిచ్చి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 'జీరోనే

మొదటి పేజీ తరువాయి

ఎన్ని అసత్యాలు మాట్లాడినా జనం నమ్మే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా (జీరో) సీట్లు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించలేదో జగన్ సమాధానం చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను కూడా జగన్ సర్కార్ దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించి, ఎలాంటి అవినీతి లేకుండా నిజాయతీగా



ఉద్యోగాలను కేటాయించిందని స్పష్టం చేశారు. ఇంత మంచి జరుగుతుంటే ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వంపై జగన్ అండ్ కో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు' వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ఈసారి హైబ్రిడ్ విధానంలో (ప్రత్యక్షంగా, వర్చువల్ గా) మహానాడు ఉంటుందని... గతంలో మాదిరే రాజకీయ తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఈ వేదికపై మాట్లాడే పూర్తి అవకాశం కల్పిస్తామన్నారు. తన పర్యటనలో భాగంగా నెల్లూరు పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న మున్సిపల్ కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని నారాయణ సందర్శించారు. సామాన్య ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయంగా, స్విమ్మింగ్ పూల్‌తో సహా అన్ని రకాల ఆధునిక వసతులతో ఈ పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో నగరంలోని పలు మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి మారుస్తున్నామని, అలాగే ఏపీలోని 123 మున్సిపాలిటీల్లో రూ. 1,400 కోట్లతో డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. మంత్రి పర్యటనలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి

మొదటి పేజీ తరువాయి



2025 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. ఇటీవల మా బృందం వాషింగ్టన్‌లో పర్యటించగా, త్వరలోనే అమెరికన్ బృందం భారత్ ను సందర్శిస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ రోజు మేము ఇంధన సమస్యలపై కొంత సమయం చర్చించాము. 140 కోట్ల మంది ప్రజల అవసరాలను తీర్చడం మా ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. వారికి ఇంధనం అందుబాటులో సరసమైన ధరలకు లభించేలా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. అందువల్ల, ఇటీవలి నెలల్లో మన ఇంధన వాణిజ్యం విస్తరించడాన్ని స్వాగతిస్తున్నాము."

**జైశంకర్, భారత విదేశాంగ మంత్రి**

గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించాం: రూబియో

భారత్‌లో పర్యటించడం గర్వకారణమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. భారత్, అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలని కొనియాడారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నడుస్తాయని, రెండూ ఉగ్రవాదబాధిత దేశాలేనని చెప్పారు. ఇరుదేశాలు వ్యూహాత్మక భాగస్వాములని అన్నారు. గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించామని వివరించారు. అమెరికా- భారత్ సంబంధాలు బలపడుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వాముల్లో భారత్ ఒకటిగా ఉందని చెప్పారు. ఈ రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య సంబంధం సంప్రదాయ దౌత్య సంబంధాలకు అతీతమైనదని అభిప్రాయపడ్డారు. "మా వాణిజ్య ప్రతినిధి త్వరలోనే భారత్ కు వస్తారు. గత వారం భారతీయ ప్రతినిధి బృందం అమెరికాను సందర్శించింది. మేము అద్భుతమైన పురోగతిని సాధించాము. అమెరికా, భారత్ మధ్య కుదిరే వాణిజ్య ఒప్పందం సుదీర్ఘకాలం నిలిచి ఉండేలా, ఇరు పక్షాలకూ ప్రయోజనకరంగా సుస్థిరంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. అంతేకాకుండా, మేము అనేక ఇతర రంగాల్లో కూడా మా సహకారాన్ని కొనసాగిస్తున్నాం. ఉదాహరణకు మా విదేశాంగ శాఖ ప్రతిపాదనను వెలువరించినప్పుడు దానికి మద్దతుగా చేరిన తొలి దేశాల్లో భారతదేశం ఒకటి." అని మార్కో రూబియో అన్నారు. మరోవైపు ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు మార్కో రూబియో. ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి మరికొన్నిగంటల్లోనే ప్రపంచానికి ఒక 'శుభవార్త' అందే అవకాశం ఉందని చెప్పారు. ఈ అంశంపై ట్రంప్ ప్రకటన చేస్తారని తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదనేది తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆధిపత్యాన్ని తప్పుపట్టారు. "ఇరాన్ పరిస్థితిపై, ఈ రోజు కాస్త ఆలస్యంగా ఈ అంశంపై మరికొన్ని వార్తలు వస్తాయని నేను భావిస్తున్నాను. దీనిపై మరిన్ని ప్రకటనలు చేయడానికి నేను అధ్యక్షుడు ట్రంప్‌కే వదిలేస్తున్నాను. కొంత పురోగతి సాధించాం. అది పూర్తిగా కాకపోయినా గణనీయమైన పురోగతి అని అనుకుంటున్నా. ఇక్కడ అంతిమ లక్ష్యం ఏంటంటే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదు. అమెరికా అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఇరాన్ కచ్చితంగా అణ్వాయుధాన్ని కలిగి ఉండదని ట్రంప్ దీనిపై స్పష్టంగా ఉన్నారు. మరొక సమస్య హర్మూజ్ జలసంధికి సంబంధించింది. ఇది అంతర్జాతీయ జలమార్గం. దీనిపై ఇరాన్‌కు ఎలాంటి యాజమాన్య హక్కులు లేవు. వారు ఒక అంతర్జాతీయ జలమార్గాన్ని ఉపయోగించే వాణిజ్య నౌకలను నాశనం చేస్తామని బెదిరిస్తున్నారు. ట్రంప్ ప్రాధాన్యత ఏంటంటే, ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక దౌత్యపరమైన మార్గాన్ని కనుగొనడం. అధ్యక్షుడి ప్రాధాన్యం ఎప్పుడూ అదే విధంగా ఉంటుంది." అని మార్కో రూబియో అన్నారు.

# మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావాలి.. మంత్రి ఆదేశం

మొదటి పేజీ తరువాయి

వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.




మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు . మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## చాయిస్ ఈజ్ యువర్స్ మిస్టర్ జగన్‌రెడ్డి!

తమ కుటుంబంలో జరిగిన మూడు మరణాలను ప్రస్తావించడం ద్వారా మళ్లీ సానుభూతి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారేమో తెలియదుగానీ తమ కుటుంబ రక్త చరిత్రను ఆయనే బయటపెట్టుకున్నారు. రాజారెడ్డి (వైఎస్ తండ్రి) ఎలాంటి వారు? ఎన్ని నేరాలు చేశారు? వంటి విషయాలను తాను సీఎం అయ్యాక ప్రజలు మరచిపోయేలా రాజశేఖరరెడ్డి చేయగలిగారు. పోయినోళ్లందరూ మంచోళ్లని సర్దుకుపోయే ఉదారవాదం మన నైజం కాబట్టే మరణానంతరం వైఎస్ 'మహానేతగా' మారిపోయారు. నిజానికి రాజారెడ్డి కంటే వైఎస్సే 'డేంజరస్' అని సీమకు చెందిన, మరీ ముఖ్యంగా కడపకు చెందిన ఆయన ప్రత్యర్థులు గజగజ వణుకుతూ వారికి ఎదురైన భయానక అనుభవాలను చెబుతుంటారు. వైఎస్ మరణాన్ని కొంతకాలం, వివేకానంద రెడ్డి హత్యను మరికొంత కాలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి తాను తులసి మొక్కను అని చెప్పుకోవడాన్ని మించిన జోక్ మరేమి ఉంటుంది? మనం మంచివాళ్లం అవునా కాదా అన్నది ముందుగా మన కుటుంబ సభ్యులే సర్టిఫికెట్ ఇవ్వాలి. జగన్ ఉత్తమ మానవుడు అని వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి కదా? నిజానికి వైఎస్ కుటుంబానికి ప్రారంభంలో ఆస్తిపాస్తులు పెద్దగా లేవు. రాజారెడ్డి తండ్రి వెంకటరెడ్డి చాలా చిన్న రైతు. రాజారెడ్డి ఫ్యాక్షన్ మార్గాన్ని ఎంచుకున్న తర్వాత వైఎస్ కుటుంబానికి ఆస్తులు సమకూరడం మొదలైంది. వైఎస్ సీఎం అయ్యాక జగన్ విన్యాసాలు చూశాం. ఈ దేశ చరిత్రలోనే ఎవరూ నిర్మించలేని విధంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. పేర్ల పార్థసారథి రెడ్డి చెబుతున్నట్టుగా రాజారెడ్డి కుటుంబం రక్తపు కూడు తిని పెరిగిందన్న మాట! జగన్ గురువారం విలేకరుల సమావేశంలో నా పేరు కూడా ప్రస్తావించారు. పేరు ప్రస్తావనకే పరిమితం కాకుండా అమరావతిలో ప్లాట్ల కేటాయింపులో నా కుమారుడు, కుమార్తె అనుచిత లబ్ధి పొందినట్టుగా ఆరోపణలు చేశారు. ..నువ్వు ఆరోపణ చేయడం- నేను సమాధానం చెప్పడం కాదు గానీ, ఒక పని చేద్దాం! ప్లాట్ల కేటాయింపులో అధికారులను నేను గానీ, మా సిబ్బంది గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసినట్టుగా జగన్ అండ్ కో రుజువు చేస్తే సదరు ప్లాట్లను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా ఇచ్చేస్తాం. జగన్ అండ్ కో మాత్రమే కాదు ఇతరులు ఎవరైనా మేం అనుచిత లబ్ధి పొందినట్టు రుజువు చేసినా సదరు ప్లాట్లను వారికి ఉచితంగా ఇచ్చేస్తాం. మేం తప్పు చేసినట్టు లేదా అయాచిత ప్రయోజనం పొందినట్టు రుజువు చేస్తే సదరు ప్లాట్లను జగన్‌కి ఇవ్వడానికి కూడా మేము సిద్ధం. తాను చేసిన ఆరోపణలపై జగన్‌కు నమ్మకం ఉంటే ఈ సవాలును స్వీకరించాలి. లేదంటే, మానవ జాతి పరిణామ క్రమంలోనే జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరని మేం భావించాల్సి ఉంటుంది.ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు. మానవ జాతిలో తనను మించిన ఉత్తమ పురుషుడు మరొకరు లేరని భ్రమిస్తున్న ఆయన, తనను వ్యతిరేకించే వారందరూ అవినీతిపరులని, హంతకులని చిత్రించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయితే ఉగాది పంచాంగ శ్రవణంలో ఆయన పిలిపించుకున్న పండితుడు ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పినట్టుగానే జగన్‌రెడ్డి గురువారంనాడు విలేకరుల సమావేశంలో చేసిన విన్యాసాలు ఆయనకే ఎదురు తగిలాయి. తన తాత రాజారెడ్డి హత్య, తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదాలను ప్రస్తావించడం ద్వారా జనం మరచిపోయిన విషయాలను ఆయన గుర్తుచేశారు. తమ కుటుంబంలో జరిగిన హత్యలతో పాటు కొన్ని దశాబ్దాలుగా తెలుగునాట జరిగిన అనేక హత్యల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పే ప్రయత్నం చేయడం ద్వారా 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అనే సామెతను గుర్తుచేశారు. నిజానికి జగన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డి గురించి ఈ తరానికి తెలియదు. ఆయనను ఎవరు.. ఎందుకు హత్య చేశారో కూడా తెలియదు. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన రాజశేఖరరెడ్డిని మహా నేతగా భావిస్తున్న ఈ తరం వారికి ఆయనకు కూడా ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న సంగతి తెలియదు. ఇప్పుడు పాత విషయాలను ప్రస్తావించడం ద్వారా తండ్రీ తాతల నేపథ్యం గురించి ఈ తరం వారు తెలుసుకొనే పరిస్థితిని జగన్‌రెడ్డి కల్పించారు. వైసీపీ అంటే గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలి కాలంలో తరచుగా చురకలంటిస్తున్నారు. దీంతో జగన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి హత్యా రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, తాను మంచోడు కనుకే తాత రాజారెడ్డిని చంపినవాళ్లు ప్రశాంతంగా బతకగలుగుతున్నారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే రాజారెడ్డి వర్గీయులు చేసిన హత్యాయత్నం నుంచి ప్రాణాలతో బయటపడి ఆ తర్వాత తన వర్గీయులతో రాజారెడ్డిని చంపించిన పేర్ల పార్థసారథిరెడ్డి అప్పుడేం జరిగిందో కుండబద్దలు కొట్టారు. మొదట రాజారెడ్డి వర్గీయులు తనపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని, ఆ సందర్భంగా తన శరీరంపై 26 కత్తిపోట్లు పడ్డాయని, తాను చనిపోయాననుకొని వదిలి వెళ్లిపోయారని ఆయన వివరించారు. అనంతరం తన వర్గీయులు రాజారెడ్డిపై దాడి చేసి చంపారని ఆయన జరిగింది జరిగినట్టుగా చెప్పుకొచ్చారు. వైఎస్ కుటుంబం వల్ల తన కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని కూడా ఆయన ఏకరువు పెట్టారు. పార్థసారథిరెడ్డిపై జరిగిన హత్యాయత్నం, ఆ తర్వాత జరిగిన రాజారెడ్డి హత్య ఫ్యాక్షన్ రాజకీయాలలో భాగమే! దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఇవి జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. ఇప్పుడు నేను అంత మంచివాడిని, ఇంత మంచివాడిని అని చెప్పుకొంటున్న

# మధ్యతరగతి ఆశలపై ఏఐ నీళ్లు!



గత మూడు దశాబ్దాలుగా భారత ఆర్థిక వ్యవస్థ సేవా రంగంపైనే ఎక్కువగా ఆధారపడింది. ముఖ్యంగా ఐటీ, ఫైనాన్స్, కన్సల్టింగ్, టెలికాం వంటి రంగాలు దేశంలో మధ్యతరగతి విస్తరణకు పునాదిగా నిలిచాయి. స్థిరమైన వైట్‌కాలర్ ఉద్యోగంతోనే భద్రమైన జీవితం, సామాజిక గౌరవం లభిస్తాయనే భావన బలపడింది. ఇప్పుడీ ఆర్థిక నమూనా తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటోంది. కృత్రిమ మేధ, ఆటోమేషన్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు మధ్యతరగతి ఎక్కువగా ఆధారపడిన ఉద్యోగ రంగాలనే కుదేలు చేస్తున్నాయి. గతంలో యంత్రాలు ప్రధానంగా బ్లూకాలర్ పనులను ప్రభావితం చేశాయి. ఇప్పుడు ఏఐ నేరుగా ఉన్నత విద్యావంతుల ఉద్యోగాలకే ఎసరుపెడుతోంది. దీంతో భారతీయ మధ్యతరగతి ప్రమాదంలో పడిన వర్గంగా మారుతోంది. ప్రోగ్రామర్లపై ఏఐ ప్రభావం 74.5 శాతందాకా ఉందని తాజా అధ్యయన నివేదికలు చెబుతున్నాయి. కస్టమర్ సర్వీస్ ఉద్యోగులపై 70శాతం, డేటా ఎంట్రీలో 67శాతం, మెడికల్ రికార్డుల సిబ్బందిపై 67శాతం, మార్కెటింగ్ రీసెర్చ్ ఉద్యోగులపై 65శాతం వరకు ఏఐ ప్రభావం కనపడుతోంది. ముఖ్యంగా అధిక ఆదాయం పొందే ఉద్యోగులపైనే ఎక్కువ ప్రభావం పడుతుండటం ఆందోళనకర పరిణామం. ఎందుకంటే మనదేశంలోని మధ్యతరగతి వర్గం నెల జీతాల ద్వారానే జీవితాన్ని నెట్టుకొస్తుంది. ఇల్లు, పిల్లల చదువులు, ఆరోగ్య ఖర్చులు, బ్యాంకు రుణాలు, పదవీ విరమణ పొదుపులు వంటివన్నీ స్థిరమైన ఉద్యోగాలపైనే ఆధారపడి ఉంటాయి. ఉద్యోగ భద్రత బలహీనపడితే మొత్తం సామాజిక నిర్మాణమే అస్థిరంగా మారే ప్రమాదం ఉంది.

### నిరుద్యోగ సంక్షోభం

మన దేశంలో ప్రస్తుతం మరో విరుద్ధ పరిస్థితి కనిపిస్తోంది. నిరక్షరాస్యుల్లో నిరుద్యోగం సుమారు మూడు శాతం ఉండగా, 15-24 ఏళ్ల మధ్య వయసు గ్రాడ్యుయేట్లలో మాత్రం అది దాదాపు 40 శాతానికి చేరింది. విద్యా వ్యవస్థ, ఉద్యోగ మార్కెట్ మధ్య నెలకొన్న తీవ్ర అసమతుల్యతకు నిదర్శనమిది. దేశంలో ప్రస్తుతం 15-29 ఏళ్ల యువ జనాభా సుమారు 36.7 కోట్లు. వీరిలో కనీసం 26.3 కోట్ల మందికి తక్షణ ఉపాధి అవసరం ఉంది. దేశ జనాభా లాభదాయక దశ 2030 ప్రాంతంలో గరిష్ఠ స్థాయికి చేరనుంది. అప్పటికి భారీ స్థాయిలో ఉద్యోగాలు సృష్టించలేకపోతే, జనాభా లాభం సామాజిక సమస్యగా మారే ప్రమాదం పొంచి ఉంది. ఏటా దేశంలో దాదాపు 80 లక్షల మంది గ్రాడ్యుయేట్లు మార్కెట్లోకి వస్తున్నారు. వైట్‌కాలర్ ఉద్యోగాల సృష్టి వేగం తగ్గుతోంది. జనరేటివ్ ఏఐ టూల్స్ వచ్చిన తరవాత 22-25 ఏళ్లమధ్య వయసు యువతలో ఉద్యోగాలు పొందే రేటు 14 శాతం తగ్గిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇప్పుడు కోడింగ్, ప్రాథమిక డాక్యుమెంటేషన్, కస్టమర్ సపోర్ట్, డేటా ప్రాసెసింగ్ వంటి పనులను ఏఐ భర్తీ చేస్తోంది. దీంతో యువతకు ప్రాథమిక స్థాయిలో అనుభవం సంపాదించే అవకాశాలు తగ్గిపోతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల ఆర్థిక వ్యవస్థలు పెద్ద మొత్తంలో ఐటీ ఉద్యోగాలపై ఆధారపడి ఉన్నాయి. ఐటీ కంపెనీలు నియామకాలు తగ్గించినా, పనులను ఆటోమేట్ చేసినా, ఆ ప్రభావం రియల్ ఎస్టేట్, రవాణా, రిటైల్, విద్య, చిన్న వ్యాపారాలు వంటి అనేక రంగాలపై పడుతుంది. వైట్‌కాలర్ ఉద్యోగాల్లో వేతన వృద్ధి మందగిస్తుండటం మరో ఆందో ళనకర అంశం. శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలు, గిగ్ పనులు, తాత్కాలిక నియామకాలు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం ఏఐ లేదా సేవారంగ ఆధారిత వృద్ధి నమూనాలను అనుసరించకుండా భారీ స్థాయిలో ఉద్యోగాల సృష్టికి తయారీ రంగాన్ని ప్రోత్సహించాలి. చైనా తయారీ ఎగుమతుల ద్వారానే ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించింది. దక్షిణ కొరియా, జపాన్, వియత్నాం వంటి దేశాలు కూడా పారిశ్రామికీకరణ ద్వారానే కోట్లాది ఉద్యోగాలను సృష్టించాయి. అన్ని స్థాయుల్లోని నైపుణ్యవంతులకు ఉపాధి కల్పించడం తయారీ రంగం ప్రత్యేకత. ఒక పరిశ్రమకు కేవలం ఇంజినీర్లు మాత్రమే కాకుండా యంత్రాల ఆపరేటర్లు, టెక్నీషియన్లు, గిడ్డంగి సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, సూపర్‌వైజర్లు కూడా అవసరమవుతారు. తయారీ రంగం అనుబంధ రంగాల అభివృద్ధికీ దోహదపడుతుంది. ఒక పరిశ్రమ ఏర్పడితే దాని చుట్టూ రవాణా, గృహనిర్మాణం, ఆహార సేవలు, చిన్న వ్యాపారాలు, సరఫరా గొలుసులు కూడా పెరుగుతాయి. తయారీ రంగ ఉద్యోగాలు స్థిరంగా ఉంటాయి.

### సమతుల అభివృద్ధే పరిష్కారం

ప్రస్తుత ప్రపంచ రాజకీయ పరిస్థితులు భారతదేశానికి పెద్ద అవకాశాన్ని అందిస్తున్నాయి. అనేక గ్లోబల్ కంపెనీలు చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రాల కోసం చూస్తున్నాయి. సరైన మౌలిక సదుపాయాలు, విద్యుత్, రవాణా, పారిశ్రామిక కారిడార్లు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా ఇండియా ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదిగే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ పరికరాలు, ఆటోమొబైల్స్, ఔషధాలు, టెక్స్‌టైల్ వంటి రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయి. అలాగని ఏఐను తిరస్కరించాలని కాదు. సాంకేతికత అభివృద్ధికి, ఉత్పాదకత పెంపునకు ఏఐ అవసరమే. దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందే. అయితే, తక్కువ ఉద్యోగాలు కల్పించే రంగాలపై మాత్రమే ఆధారపడితే అసమానతలు పెరుగుతాయి. రెండు మార్గాలను సమతులంగా అనుసరించాలి. అవసరమైన చోట ఏఐను స్వీకరిస్తూనే, భారీ ఉపాధి కోసం తయారీ రంగాన్ని ప్రాధాన్యాంశంగా తీసుకుని అభివృద్ధి చేయాలి. ప్రభుత్వ విధానాలు కూడా పారిశ్రామికీకరణపై దృష్టి పెట్టాలి. విద్యా వ్యవస్థలోనూ సమూలమార్పులు అవసరం. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేలా అప్రెంటిస్‌షిప్‌లు, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన ప్రక్రియలను బలోపేతం చేయాలి. అప్పుడే దేశం సమగ్రమైన స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.

# అడవుల్లో పెరుగుతున్న ఆదివాసీ వైరుధ్యం




ములుగు జిల్లా మంగపేట మండలంలోని అడవి ప్రాంతాల్లో నివసిస్తున్న గొత్తికోయలపై ఇటీవల 'గో బ్యాక్' అనే నినాదం వినిపించడం కేవలం ఒక స్థానిక వివాదం కాదు.. ఇది భారతదేశంలో ఆదివాసీ హక్కులు, అటవీ పరిరక్షణ, అంతర్గత వలసలు, భద్రతా రాజకీయాలు, అభివృద్ధి నమూనా వంటి అనేక సంక్లిష్ట అంశాలను బయటపెడుతున్నది. ఒకవైపు స్థానిక ఆదివాసీ సంఘాలు, అటవీ అధికారులు 'అడవులను కాపాడాలి' అనే పేరుతో గొత్తికోయలను తిరిగి ఛత్తీస్‌గఢ్ పంపాలని డిమాండ్ చేస్తుండగా, మరోవైపు మానవ హక్కుల దృక్పథం నుండి చూస్తే ఇది నిరాశ్రయులైన ఆదివాసులపై పెరుగుతున్న సామాజిక వేరుచూపు రూపంగా కనిపిస్తోంది. అందువల్ల ఈ ప్రశ్నను భావో ద్వేగంతో కాకుండా విమర్శనాత్మక సామాజిక అవగాహనతో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

గొత్తికోయల వలస - ఒక చారిత్రక నేపథ్యం!

గొత్తికోయలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ అటవీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ సమూహం. 2005 తర్వాత అక్కడ సల్వా జుడుం పేరుతో సాగిన ప్రభుత్వ మద్దతు గల మిలీషియా చర్యలు, మావోయిస్టు-ప్రభుత్వ ఘర్షణలు వేలాది ఆదివాసీల జీవితాలను ఛిన్నాభిన్నం చేశాయి. గ్రామాల దహనం, బలవంతపు పునరావాసం, ఎన్‌కౌంటర్లు, అరెస్టులు, భయాందోళనలు కారణంగా అనేక కుటుంబాలు తెలంగాణ అడవుల్లోకి వలస వచ్చాయి. అందువల్ల గొత్తికోయలు 'అవకాశాల కోసం వచ్చిన వలసదారులు' మాత్రమే కాదు. రాజకీయ-సైనిక ఘర్షణల వల్ల జీవనాధారాన్ని కోల్పోయిన అంతర్గత నిరాశ్రయులు. ఈ చరిత్రను పక్కనపెట్టి వారిని కేవలం 'అడవి ఆక్రమణ దారులు'గా చిత్రీకరించడం వాస్తవాన్ని సగం మాత్రమే చూడటం అవుతుంది.

### 'గో బ్యాక్' నినాదం ఎందుకు?

ఆ ప్రాంతంలో స్థానికంగా వినిపిస్తున్న ప్రధాన వాదన ఏమిటంటే, గొత్తికోయలు కొత్తగా అడవులను నరికి పోడు సాగు విస్తరిస్తున్నారు, అటవీ సంపదకు నష్టం కలుగుతోంది, వన్యప్రాణులపై ప్రభావం పడుతోంది, స్థానిక కోయ, నాయకపోడు వంటి ఆదివాసీల భూహక్కులపై ఒత్తిడి పెరుగుతోందని. ఈ ఆరోపణలను పూర్తిగా కొట్టి పారేయలేం. నియంత్రణలేని పోడు విస్తరణ పర్యావరణ సమస్యలకు దారి తీస్తుందనేది వాస్తవమే. అయితే ఇక్కడ ఒక కీలకమైన ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అడవులను నాశనం చేస్తున్న శక్తులలో కేవలం పేద ఆదివాసులే ఉన్నారా? లేక మైనింగ్ కంపెనీలు, భారీ ప్రాజెక్టులు, రోడ్లు, కార్పొరేట్ అటవీ వినియోగం కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయా? భారతదేశంలో వేల ఎకరాల అడవులను పరిశ్రమలకు కేటాయించినప్పుడు పెద్దగా 'గో బ్యాక్' నినాదాలు వినిపించవు. కానీ జీవనోపాధి కోసం అడవిలో చిన్న భూమి సాగు చేసే ఆదివాసులపై మాత్రం తీవ్ర విమర్శలు కేంద్రీకృతమవుతాయి. ఇది అధికార వర్గాల రాజకీయ దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తుంది.

ఆదివాసీ ప్రజల మధ్య వైరుధ్యంగా..

ఈ సమస్యలో అత్యంత ఆందోళనకర అంశం ఏమిటంటే, ఇది ఇప్పుడు స్థానిక ఆదివాసులు, వలస ఆదివాసుల మధ్య ఘర్షణ రూపం దాల్చుతోంది. రాష్ట్రం, భద్రతా రాజకీయాలు, అటవీ విధానాలు సృష్టించిన సమస్య చివరకు రెండు పేద ఆదివాసీ వర్గాల మధ్య వైరుధ్యంగా మారుతోంది. అసలు సమస్య భూమి పంపిణీ అసమానత, అటవీ హక్కుల అమలులో వైఫల్యం, జీవనోపాధి సంక్షోభం, పునరావాస విధానాలు లేకపోవడం. కానీ చర్చ మాత్రం 'వాళ్లు బయటి వాళ్లు' అనే దిశగా మళ్లుతోంది. ఇది ప్రమాదకర పరిణామం. ఇది ఆదివాసీ ఐక్యతను బలహీనపరుస్తుంది. చరిత్రలో ఎన్నోసార్లు అధికార వర్గాలు.. పేదల మధ్య అంతర్గత విభజనలను పెంచి అసలు నిర్మాణాత్మక సమస్యల నుండి దృష్టి మళ్లించాయి. ఇప్పుడు కూడా అదే ప్రమాదం కనిపిస్తోంది.

### ప్రభుత్వ ద్వంద్వ వైఖరి..

ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఖరి కూడా విరుద్ధంగా కనిపిస్తోంది. ఒకవైపు గొత్తికోయలను అక్రమ ఆక్రమణ దారులని అంటున్నారు. మరోవైపు వారికి ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, రేషన్ సౌకర్యాలు, రైతుబంధు నిధులు, భూ రికార్డుల్లో నమోదులు ఉన్నాయి. అంటే ఎన్నికల సమయంలో వారిని పౌరులుగా గుర్తించడం, తర్వాత అడవుల విషయంలో 'అక్రమ వలసదారులు'గా చూపిం చడం రాజకీయ ప్రయోజనాధారిత వైఖరిని సూచిస్తోంది. ఇది కేవలం పరిపాలనా విరుద్ధత మాత్రమే కాదు. భారతీయ ప్రజాస్వామ్యంలో అట్టడుగు వర్గాల పట్ల అధికార వ్యవస్థ ఎలా ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తుందో కూడా తెలియజేస్తుంది.

'శాంతి వచ్చింది' అంటే ఏమిటి?

మావోయిస్టు ప్రభావం తగ్గిందని, ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో శాంతి నెలకొన్నందున గొత్తికోయలు తిరిగి వెళ్లాలని కొందరు వాదిస్తున్నారు.. కానీ తుపాకీ శబ్దాలు తగ్గి పోవడం మాత్రమే 'శాంతి' కాదు. నిజమైన శాంతి అంటే భూమి హక్కుల భరోసా, గౌరవప్రదమైన జీవితం, భద్రత, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి అవకాశాలు ఉండాలి. ఇవి లేకుండా "ఘర్ వాపసీ" నినాదం కేవలం పరిపాలనా పరిష్కారంగా మాత్రమే మిగిలిపోతుంది. అదే విధంగా, పదహా రేళ్లుగా ఒక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఒక్కసారిగా 'తిరిగి వెళ్లండి' అని చెప్పడం మానవీయమైన పరిష్కారం కాదు. వారి పిల్లలు ఇక్కడే పెరిగారు. సామాజిక సంబంధాలు ఏర్పడ్డాయి. జీవనాధారం ఇక్కడే ఏర్పడింది. ఈ వాస్తవాలను విస్మరించి సమస్యను కేవలం 'అక్రమ ఆక్రమణ' కోణంలో చూడడం సరైన దారి కాదు.

### సమస్యను ఎలా అర్థం చేసుకోవాలి?

అందుకే 'గొత్తికోయలు గో బ్యాక్' అనే నినాదాన్ని రెండు కోణాల్లో అర్థం చేసుకోవాలి. ఒకవైపు స్థానిక ప్రజలు అడవుల నాశనం, భూముల ఒత్తిడి, జీవనాధారాల సంక్షోభంపై ఆందోళన చెందడం సహజం. ఈ భావనను పూర్తిగా తిరస్కరించడం సరైంది కాదు. మరోవైపు గొత్తి కోయల వలసకు కారణమైన చరిత్ర, రాష్ట్ర హింస, అభివృద్ధి నమూనా, అటవీ విధానాల వైఫల్యాన్ని కూడా గుర్తించాలి. లేకపోతే సమస్య మూల కారణాలు కనిపించవు. 'గో బ్యాక్' నినాదం ఒక భావోద్వేగ ప్రతిస్పందన కావచ్చు. కానీ అది సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. గొత్తికోయల సమస్యను మానవ హక్కులు, పర్యావరణ సమతుల్యత, స్థానిక ఆది వాసుల హక్కులు, అటవీ సంరక్షణ, అంతర్గత వలసల చరిత్ర ఈ అన్నింటినీ కలిపి చూడాల్సిన అవసరం ఉంది. లేకపోతే పేద ఆదివాసుల మధ్య ఘర్షణలు పెరుగుతాయి. కానీ అసలు సమస్యలు భూమి, అటవీ పాలన, అభివృద్ధి అసమానతలు, రాష్ట్ర వైఫల్యాలు అలాగే మిగిలిపోతాయి.

# మీడియా టోటల్లీ సోల్డ్ అవుట్!

అది 1995వ సంవత్సరం. చంద్రబాబు కుట్రచేసి ఎన్టీఆర్‌ను పదవీచ్యుతున్ని చేసిన రోజులు! అల్లుడి ఘాతుకం మీద అగ్గిమీద గుగ్గిలమైన ఎన్టీఆర్ యుద్ధభేరి మోగించారు. ప్రజలను నమ్ముకున్నవాడు కాబట్టి న్యాయం, అన్యాయం ప్రజలే తేల్చాలనిఁ ప్రజల ముందుకు వెళ్లేందుకు తొలిసభ ఉత్తరాంధ్రలో పెట్టారు. ఆనాడు ఎన్టీఆర్ మధ్యందిన మార్తాండుడిలా వెలిగిపోతున్నారు. ఆయనకు జరిగిన ద్రోహం మీద మండిపడ్డ ప్రజలు ఆ సభకు తండోపతండాలుగా తరలివచ్చారు. ఎన్టీఆర్ సింహగర్జనకు ప్రజాగర్జన తోడై సభ యావత్తూ ఉద్వేగంతో ఊగిపోయింది. అయితే మర్నాడు మెయిన్ స్ట్రీమ్ పత్రికల్లో ఆ వార్త ఎక్కడా కనిపించలేదు.. మహాసముద్రాన్ని తలపించేలా ప్రజలు తరలివచ్చిన ఫొటోలూ కనిపించలేదు. మరోమాటలో చెప్పాలంటే పచ్చలాబీకి హోల్‌సేల్‌గా అమ్ముడుపోయిన పచ్చమీడియా ఎన్టీఆర్ వార్తల మీద అప్రకటిత నిషేధం పెట్టింది. ఆయన వార్తలు జనంలోకి రాకుండా అడ్డు పడింది. ఆ వార్తలుగానీ.. ఫొటోలు గానీ జనంలోకి వెళ్లి ఉంటే నాదెండ్ల వెన్నుపోటు అనంతరం చెలరేగిన ప్రజల ఆగ్రహాగ్నిలో ఆ ప్రభుత్వం పతనమైన సీను రిపీట్ అయి ఉండేది. కానీ ఆనాడు టోకుగా అమ్ముడుపోయిన పచ్చ మీడియా ఆ వార్తలు ఆపేసింది. రాష్ట్రం మొత్తం మీద ఒకే ఒక్క 'ఉదయం దిన పత్రిక' మాత్రమే ఆ వార్తను, ఫొటోలను, ఎన్టీఆర్ ఆవేదనను, ఆగ్రహాన్ని, తనకు అల్లుడే ఏ విధంగా అన్యాయం చేశాడో ఆయన గద్గదస్వరంలో చెప్పుకున్న తీరును కండ్లకు కట్టినట్టు ప్రచురించింది. అయితే అప్పటికే ఆ పత్రిక సంక్షోభంలో చిక్కుకొని ఉండటంతో ఆ వార్త ప్రజలందరికీ చేర్చేందుకు దాని శక్తి చాలలేదు. ఆ తర్వాత ఎన్టీఆర్ అనేక సభలు పెట్టారు. ప్రెస్‌మీట్‌లు పెట్టారు. చంద్రబాబుకు శాపనార్థాలు పెట్టారు. తనకు జరిగిన అన్యాయం మీద కండ్లనీళ్లు పెట్టుకున్నారు. అయినా అవేవీ పచ్చ పత్రికలు, పచ్చుళ్ల పత్రికలు, ఉంపుడు-దంపుడు పత్రికలు ప్రచురించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆనాడు పచ్చపత్రికలన్నీ కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయి. చంద్రబాబు ఒక్క పోటుతో ఎన్టీఆర్‌ను గద్దె దింపితే.. ఆ తర్వాత ఎన్టీఆర్ ఇమేజ్‌ను నాశనం చేసే క్రమంలో పచ్చ మీడియా అదే ఎన్టీఆర్‌ను వందల కొద్దీ పోట్లు పొడిచింది. ఎన్టీఆర్ స్థానంలో చంద్రబాబును ఫోకస్ చేసేందుకు కలాల్లో ఇంకు ఇంకిపోయేదాక.. కథనాలు వండి వారుస్తూ భుజాలు పడిపోయే దాకా మోశాయి. ఆయనను ఇంద్రుడన్నాయి.. చంద్రుడన్నాయి. 'ఆసియా లైట్' అని ఒకడంటే స్ఫురద్రూపి (అర్థం తెలిసేవాడారా?) అని మరొకటి పోటీపడి బిరుదులిచ్చాయి. ఆ రకంగా పచ్చమీడియాగాళ్లు బాబుకు జీవితకాలపు దళారులుగా.. మేకప్‌మ్యాన్లుగా, ప్రమోటర్లుగా మారిపోయారు. చరిత్ర పునరావృతమవుతుంది అంటారు. నిజమే! దళారి మీడియా దాన్ని మరోసారి రుజువు చేసింది. 31 ఏండ్ల తర్వాత దొంగలకోసం వార్తలు దాచేసే ఉదంతం మరోసారి పునరావృతమైంది. ఒక కేంద్రమంత్రి కొడుకు చేసిన దురాగతం మీద రాష్ట్రమంతా రచ్చ రచ్చ జరుగుతున్నా.. ప్రజలు ఛీ కొడుతున్నా.. ఎన్నో పరిణామాలు కండ్లముందే జరుగుతున్నా దళారి మీడియా ఒక్క వార్త కూడా వేయలేదు. పచ్చమీడియా

టీవీల్లో చర్చలు పెట్టలేదు.

మైనారిటీ తీరని అమ్మాయి మీద ఘాతుకం జరుగుతున్నా ఈ రొచ్చు మీడియా కిమ్మనలేదు. పైగా బాధితురాలిమీదనే నీలాపనిందలు వేయడానికి తెగించాయి. 'హనీ ట్రాప్' అంటూ పట్టపగలు గొంతులు కోసే బాధ్యతను తలకెత్తుకున్నాయి. ఆఖరుకు కోర్టులో స్టే దొరకదని నిర్ధారణ అయ్యాకగానీ మొదటి వార్త రాలేదంటే దాని వెనుక ఏం జరిగి ఉంటుందో ఊహించడం కష్టం కాదు. అటు ఎన్టీఆర్ ఉదంతం కానివ్వండి.. ఇటు పోక్సో కేసు కానివ్వండి.. అప్పుడు ఇప్పుడూ ఈ దళారి మీడియా దుష్టత్వాన్నే మోసింది. ద్రోహులనే తలకెత్తుకున్నది. 'చెట్టు చెడే కాలానికి కుక్క మూతిపిందెలు పుట్టినట్టు' ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పిలిపించుకునే మీడియాలో వ్యాపారలాబీలు చొరబడ్డ పాపానికి పత్రికా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టింది. ఎన్టీఆర్ పదవీచ్యుతి ఉదంతం అనంతరం.. తాము ఎవరినైనా అధికారంలోకి తీసుకురాగలం. అవసరమైతే దింపేయగలం అని పచ్చ మీడియా మూకలు రెచ్చిపోయి విర్రవీగాయి. కానీ కాలం అన్నింటినీ మారుస్తుంది. పచ్చమీడియా అహంకారపు నడ్డి విరిచి, కేసీఆర్ తెలంగాణ ఉద్యమ జెండా ఎత్తారు. మీడియాధిపతులు కనుబొమ్మలు ఎగిరేశారు. తెలంగాణ వార్తలకు అంగుళం స్థలం కూడా ఇవ్వలేదు. తొక్కిపారేస్తాం అనుకున్నారు. ఉద్యమాన్ని దెబ్బతీయడానికి పచ్చమీడియా వేయని ఎత్తుల్లేవు.. తీయని గోతుల్లేవు. కానీ ఈసారి ప్రజలు తిరగబడ్డారు. తెలంగాణ వార్తలు వేయని పత్రికలను తగులబెట్టారు.. బహిష్కరించారు. ఊర్లకు ఊర్లు తెలంగాణ ప్రతిజ్ఞలు చేశాయి. తెలంగాణ ఉద్యమం రోజురోజుకూ బలపడి పచ్చమీడియా వెన్నులో చలి పుట్టింది. తెలంగాణ అనకపోతే దుకాణాలు మూతపడతాయన్న భయంతో మాత్రమే ఆ వార్తలను వేయడం ప్రారంభించాయి. దాంట్లోనూ వంకరబుద్ధులే. ఉద్యమానికి చిన్న విరామం వచ్చినా దాడులు చేశాయి. ఉద్యమం చల్లబడిందని, వేడి తగ్గిందని, జనం విసిగిపోయారని ఎన్నెన్నో విష ప్రచారాలు. అయినా ప్రతిసారీ కేసీఆర్ సభల నిర్వహణతో ఉద్యమాన్ని

## 20 ఏళ్ల హోమ్ లోన్ 13 ఏళ్లల్లోనే తీర్చవచ్చు
## ఈ చిన్న టిప్స్ పాటిస్తే మీపై ఆర్థిక భారం తగ్గినట్లే..



ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో సొంతిల్లు నిర్మించుకునేందుకు చాలామంది బ్యాంకుల నుంచి హోమ్ లోన్ తీసుకుంటున్నారు. ఇటీవల ఎన్ఎఫ్‌బీసీ సంస్థలు కూడా హోమ్ లోన్ జారీ చేస్తున్నాయి. అయితే హోమ్ లోన్ 13 ఏళ్లల్లోనే తీర్చడం వల్ల మీకు వడ్డీ ఆదా అవుతుంది. సొంతిల్లు నిర్మించుకోవాలనేది ప్రతీఒక్కరి జీవితకాలపు కల. తమ కలను నిజం చేసుకునేందుకు తాము కష్టించి సంపాదించిన సొమ్మును కూడబెట్టుకుంటూ ఉంటారు. అయితే ముడి సరుకు ధరలన్నీ పెరిగిన క్రమంలో ఇప్పట్లో ఇల్లు నిర్మించడం పెద్ద భారంగా మారింది. సొంతింటి కోసం రూ.లక్షల ఖర్చు అవుతుంది. సామాన్యుడి దగ్గర అంత డబ్బులు ఉండవు. దీంతో బ్యాంక్ నుంచి హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. గృహ రుణం కాలపరిమితి 20 ఏళ్ల వరకు ఉంటుంది. అయితే 20 ఏళ్ల పాటు ఈఎంఐ చెల్లించుకుంటూ ఉంటే వడ్డీ ఎక్కువ అవ్వడంతో పాటు ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల 13 నుంచి 14 ఏళ్లల్లో హోమ్ లోన్ తిరిగి చెల్లించవచ్చు. అదెలా అనేది ఇప్పుడు చూద్దాం.

**ఈ మూడు మార్గాలు**

ఉదాహరణకు మీరు 20 ఏళ్లల్లో చెల్లించడానికి 8.5 శాతం వడ్డీతో రూ.40 లక్షల హోమ్ లోన్ తీసుకున్నారనుకుందాం. మీకు నెలకు ఈఎంఐ రూ.34,678 పడుతుంది. మీరు 20 ఏళ్ల పాటు చెల్లిస్తూ ఉంటే రూ.83 లక్షలు కూడబెడతారు. అదే మీరు 13 సంవత్సరాల్లో తిరిగి చెల్లించాలంటే ఈఎంఐను పెంచుకోవాల్సి ఉంటుంది. ఈఎంఐ రూ.44,200కి పెంచుకుంటే 13 ఏళ్లకు రూ.68,95,200 అవుతుంది. ఈ విధానంలో మీకు రూ.14,27,520 వడ్డీ ఆదా అవుతుంది. ఇక ఇదే కాకుండా ప్రతీ ఏడాది ముందుగా చెల్లించే పద్దతి మరోకొటి ఉంది. ఈఎంఐ రూ.34,678 ఉండగా.. సంవత్సరానికి రూ.2 లక్షలు ముందే చెల్లించండి. దీని వల్ల కాలపరిమితి 13 సంవత్సరాలకు తగ్గుతుంది. ముందుగా చెల్లించడం వల్ల ఈఎంఐల సంఖ్య తగ్గుతుంది. దీని వల్ల రూ.6 నుంచి రూ.8 లక్షల వరకు వడ్డీ ఆదా అవుతుంది. ఇక ఈఎంఐ చెల్లింపులు, ముందస్తు చెల్లింపులు రెండూ ఎంచుకోవడం వల్ల కూడా లాభం జరుగుతుంది. దీని వల్ల రూ.13 నుంచి రూ.14 లక్షల వరకు మీకు ప్రయోజనం ఉంటుంది.

**ఈఎంఐ తగ్గించుకోవడం ఎలా..?**

అలాగే మీరు ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఎంచుకుంటే ఆర్బీఐ వడ్డీ రేటు తగ్గించినప్పుడలా మీకు ఈఎంఐ తగ్గుతుంది. దీంతో బ్యాంక్‌కు వెళ్లి ఈఎంఐ తగ్గించమని అడగండి. దీంతో బ్యాంకులు వడ్డీ రేటు తగ్గించడం వల్ల మీకు ప్రయోజనం ఉంటుంది. ఇక ఏదైనా బ్యాంకులు వడ్డీ రేటు తక్కువగా ఉంటే.. ఈ బ్యాంక్ నుంచి ఆ బ్యాంక్‌కు మీ లోన్‌ను బదిలీ చేసుకోండి. దీన వల్ల కూడా మీకు లాభం ఉంటుంది.

## UPSC సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష2026 కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ.

- పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష.
- భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థుల సౌకర్యాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ.
- మధ్యాహ్నం నిర్వహించే రెండవ పేపర్‌కు ప్రత్యేక ఏర్పాట్లు.
- ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచనలు.






తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 24 :** ఆదివారం నిర్వహిస్తున్న ఖూాజ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు2026 సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., గారు మరియు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం మరియు శ్రీ పద్మావతి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాల్‌లో అమలు చేస్తున్న నిబంధనలను అధికారులు పరిశీలించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే మధ్యాహ్నం నుండి నిర్వహించనున్న రెండవ పేపర్‌కు సంబంధించి అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పోలీసు బందోబస్తు, సీసీ కెమెరా పర్యవేక్షణ తదితర ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులతో మాట్లాడి సమన్వయంతో విధులు నిర్వహిశీచాలని ఆదేశించారు

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి సీఐ రామారావు అవగాహన సమావేశం.





అనంతపురం బ్యూరో ,**ఆంధ్రజననాడు,మే 24 :** అనంతపూర్ జిల్లా ఎస్పీ పి. జగదీశ్ ఆదేశాల మేరకు, గుంతకల్ డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో గుత్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుత్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్, సిబ్బందితో కలిసి ముస్లిం మత పెద్దలను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి చర్చలు జరిపారు. ఈనెల 27వ తేదీన జరగనున్న బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే హిందువులు సాంప్రదాయకంగా పవిత్రంగా భావించే ఆవులను వ్యధకు గురి చేయకూడదని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో పశు వులను వ్యధ చేసే వ్యక్తులను కూడా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలంతా పరస్పర మత భావాలను గౌరవిస్తూ సామరస్య వాతావరణంలో పండుగ జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## గుత్తిలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



అనంతపురం బ్యూరో **ఆంధ్రజననాడు,మే 24 :** గుత్తి పట్టణంలోని ఎం.ఎస్. హై స్కూల్ 2004-2005 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. మొదటగా గాంధీ చౌక్ నుంచి పాఠశాల వరకు ర్యాలీగా వెళ్లిన పూర్వ విద్యార్థులు, అనంతరం పాఠశాలలో తమ గురువులను కలిసి ఆశీర్వాదాలు పొందారు. విద్యార్థి దశలో జరిగిన మధురమైన సంఘటనలను పరస్పరం గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హోర్ముజ్ వ్యూహాన్ని ఛేదించిన తొలి నౌక 'సర్వశక్తి' సంక్షోభ జలాల్లో భారత్ సాహసోపేత ప్రయాణం!



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇంధన భద్రత విషయంలో భారతదేశం ఒక కీలక విజయాన్ని అందుకుంది. అమెరికా ఆంక్షలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న హోర్ముజ్ జలసంధిని భారత ఎల్‌పీజీ ట్యాంకర్ 'సర్వశక్తి' విజయవంతంగా దాటింది. దాదాపుగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన ఈ ప్రమాదకర మార్గంలో, 45,000 టన్నుల గ్యాస్‌తో ఈ నౌక ప్రయాణించడం దేశీయ ఇంధన సంక్షోభానికి ఒక ఆశాకిరణంగా మారింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇంధన భద్రత విషయంలో భారతదేశం ఒక కీలక విజయాన్ని అందుకుంది. అమెరికా ఆంక్షలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న హోర్ముజ్ జలసంధిని భారత ఎల్‌పీజీ ట్యాంకర్ 'సర్వశక్తి' విజయవంతంగా దాటింది. దాదాపుగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన ఈ ప్రమాదకర మార్గంలో, 45,000 టన్నుల గ్యాస్‌తో ఈ నౌక ప్రయాణించడం దేశీయ ఇంధన సంక్షోభానికి ఒక ఆశాకిరణంగా మారింది. మార్షల్ దీవుల జెండాతో పయనిస్తున్న 'సర్వశక్తి', ఇరాన్‌లోని లారాక్, ఖేష్మ్ దీవులకు సమీపంగా ప్రయాణించింది. ఇరాన్ నిర్దేశించిన ప్రత్యేక మార్గాన్ని అనుసరిస్తూ శనివారం (మే 02) ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఈ నౌకలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో, తమ నౌకల్లో భారతీయులు ఉన్నారనే సమాచారాన్ని బహిరంగంగా ప్రసారం చేయడం ఇప్పుడు ఒక తప్పనిసరి భద్రతా చర్యగా మారింది. ఫిబ్రవరిలో పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించిన ఈ నౌక, దుబాయ్ సమీపంలో 'షిప్-టు-షిప్' పద్ధతిలో సరుకును సేకరించింది. అయితే, ఎలక్ట్రానిక్ అంతరాయాల కారణంగా ఓడ ఖచ్చితమైన ఉనికిని గుర్తించడం సవాలుగా మారింది. ఇదిలావుంటే, ప్రస్తుతం భారత్ తీవ్రమైన ఎల్‌పీజీ కొరతను ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఎల్‌పీజీ వినియోగదారుగా ఉన్న భారత్‌లో, మధ్యప్రాచ్యం నుండి సరఫరా నిలిచిపోవడంతో గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు బారులు తీరుతున్నారు. దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని రోజుకు 54,000 టన్నులకు పెంచినప్పటికీ, వినియోగం 80,000 టన్నులుగా ఉంది. ఈ లోటును పూడ్చేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాయి. 'సర్వశక్తి' మోసుకొస్తున్న సరుకు విశాఖపట్నం టెర్మినల్‌కు చేరడమే లక్ష్యంగా పెట్టుకుంది. హోర్ముజ్ జలసంధిలో గతంలో 'దేశ్ గరిమ' వంటి నౌకలు ట్రాన్స్‌పాండర్లను ఆపివేసి తృటిలో ప్రమాదాల నుండి తప్పించుకున్నాయి. ఏప్రిల్‌లో పరిస్థితి మరింత విషమించి, నౌకలపై కాల్పులు జరిగిన తరుణంలో భారత్ తన దౌత్య మార్గాలను ఉపయోగించింది. టెహ్రాన్‌తో జరిపిన చర్చల ఫలితంగా ఇప్పటికే ఎనిమిది నౌకలను దారి మళ్లించడంలో భారత్ సఫలమైంది. అమెరికా దిగ్బంధనం తర్వాత ఈ మార్గం గుండా ప్రయాణించిన తొలి ట్యాంకర్‌గా 'సర్వశక్తి' నిలిచింది. ఇది కేవలం ఒక నౌక ప్రయాణం మాత్రమే కాదు, అంతర్జాతీయ సంక్షోభాల మధ్య తన ఇంధన అవసరాలను తీర్చుకోవడంలో భారతదేశం ప్రదర్శిస్తున్న పట్టుదలకు, దౌత్య చాకచక్యానికి నిదర్శనం. విశాఖ తీరానికి ఈ నౌక చేరడం కోట్లాది భారతీయ కుటుంబాల వంటగదులకు భరోసానివ్వనుంది.

# రైలు ఆలస్యమైనందుకు ప్రయాణికుడికి రూ.1.25 లక్షలు చెల్లించిన రైల్వే.. అసలేమైందంటే..!



ఫోరం ఆదేశించిన విధంగా 30 రోజులలోగా రైల్వేలు ఉత్తర్వును అమలు చేయడంలో విఫలమవడంతో మొత్తం బాధ్యత గణనీయంగా పెరిగింది. ఉత్తర్వును పాటించని ప్రతి రోజుకు రూ.500 అదనపు జరిమానా చెల్లించాలని కూడా ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఈ నివేదిక ప్రకారం.. రైలు టిక్కెట్టు బుక్ చేసుకున్న వ్యక్తికి తమ గమ్యస్థానానికి సమయానికి చేరుకునే హక్కు ఉంటుంది. అయితే, రైలు గంటల తరబడి ఆలస్యంగా వచ్చి, ఆ జాప్యం కారణంగా ప్రయాణికుడు నష్టపోతే, రైల్వేలు వారికి నష్టపరిహారం చెల్లించాలి. ఒడిశాలోని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (బలంగీర్) ఇదే విధమైన తీర్పును జారీ చేసింది.

**అసలేమైంది..?**

హెచ్‌టిలోని ఒక నివేదిక ప్రకారం, ఈ కేసు బోలంగీర్ జిల్లా నివాసి అయిన చండీ ప్రసాద్ ఖమారికి సంబంధించినది. అతను 2024 ఆగస్టు 23న ఝార్సుగూడ నుండి ఒడిశాలోని హౌరాకు వెళ్లే 12129 నంబర్ రైలులో టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. ఆ రైలు ఝార్సుగూడ నుండి రాత్రి 7:50 గంటలకు బయలుదేరి, హౌరాకు తెల్లవారుజామున 3:55 గంటలకు చేరుకుంటుంది. ఈ షెడ్యూల్ ఆధారంగా అతను కోల్‌కతా విమానాశ్రయం నుండి గౌహతికి ఉదయం 8:05 గంటలకు బయలుదేరే విమాన టిక్కెట్‌ను బుక్ చేసుకున్నాడు. అంటే అతనికి నాలుగు గంటలకు పైగా అదనపు సమయం ఉంది.

**రైలు ఆలస్యంగా వచ్చింది:**

ప్రయాణం చేయాల్సిన రోజున రైలు ఝార్సుగూడ నుండి రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. ఉదయానికి అది హౌరా చేరుకునేసరికి ఏడు గంటలు ఆలస్యమైంది. ఇలాంటి పరిస్థితిలో అతను విమానాన్ని మిస్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఖమారి గౌహతికి వెళ్లే మరో విమానంలో టిక్కెట్టు బుక్ చేసుకున్నాడు. కానీ అది చాలా ఖరీదైనదిగా తేలింది. ఇక మానసిక వేదన అనేది వేరే విషయం. దీని తర్వాత, నష్టానికి పరిహారం చెల్లించమని కోరుతూ అతను రైల్వేకు లేఖలు రాశాడు . అనేకసార్లు లేఖలు రాసినప్పటికీ రైల్వే అతనికి నష్టపరిహారం చెల్లించలేదు. దీంతో అతను నిరాశ చెంది వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించాడు.

**రైల్వే ఏం చెబుతోంది?**

వినియోగదారుల ఫోరమ్‌లో రైల్వే అధికారులు, ఇండియన్ రైల్వే కాన్ఫరెన్స్ అసోసియేషన్ కోచింగ్ టారిఫ్ నిబంధనల ప్రకారం రైలు సమయపాలనకు హామీ లేదని, కార్యాచరణ కారణాల వల్ల రైళ్లు ఆలస్యం కావచ్చని వాదించారు. ప్రయాణంలోని కొన్ని భాగాలు తమ అధికార పరిధిలోకి రావని కూడా వారు పేర్కొన్నారు. రైల్వే వాదనలను జిల్లా వినియోగదారుల ఫోరమ్ తిరస్కరించింది. రైల్వే ఒక ఏకీకృత ప్రజా వినియోగ సేవ కాబట్టి, దాని కార్యకలాపాల ప్రాంతం వల్ల కలిగే రైలు ఆలస్యాలకు ఆ ఆలస్యం తమ నియంత్రణకు మించినదని నిరూపించనంత వరకు రైల్వేనే బాధ్యత వహించాలని ఫోరం పేర్కొంది. నార్త్ వెస్ట్రన్ రైల్వే, ఇతరులు వర్సెస్ సంజయ్ శుక్లా కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ, బాధ్యత నుండి తప్పించుకోవాలంటే రైల్వే అధికారులు ఆ ఆలస్యం అనివార్యమని, తమ నియంత్రణకు మించినదని నిరూపించాల్సి ఉంటుందని ఫోరం పేర్కొంది. ఆ ఆలస్యం అసాధారణ పరిస్థితుల కారణంగా జరిగిందని నిరూపించడానికి రైల్వే ఎటువంటి ఆధారాలు చూపలేదని వినియోగదారుల ఫోరం తెలిపింది.

**అది తన తీర్పును ఇచ్చింది**

ఈ కేసులో "రైలు సర్వీసులో విపరీతమైన ఆలస్యం కారణంగా ఫిర్యాదుదారుడు తన విమానాన్ని కోల్పోయి, అపారమైన నష్టాన్ని, మానసిక వేదనను అనుభవించాడు" అని ఫోరం పేర్కొంది. ఈ ఆలస్యం పరిణామాలకు రైల్వేలు ఉమ్మడిగా, విడివిడిగా బాధ్యత వహించాలని ఫోరం తెలిపింది. విమానం కోల్పోవడం, తిరిగి బుకింగ్ చేసుకోవడం వల్ల కలిగిన నష్టానికి రూ. 20,000, మానసిక వేదన, వేధింపులకు రూ.30,000, వ్యాజ్యపు ఖర్చులను భరించడానికి రూ. 5,000 చెల్లించాలని ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఫోరం ఆదేశించిన విధంగా 30 రోజులలోగా రైల్వేలు ఉత్తర్వును అమలు చేయడంలో విఫలమవడంతో మొత్తం బాధ్యత గణనీయంగా పెరిగింది. ఉత్తర్వును పాటించని ప్రతి రోజుకు రూ.500 అదనపు జరిమానా చెల్లించాలని కూడా ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఈ నివేదిక ప్రకారం, 200 రోజులకు పైగా ఉత్తర్వు అమలు కాకపోవడంతో సుమారు రూ.1.3 లక్షల జరిమానా పేరుకుపోయింది. ప్రయాణికుడు ఏప్రిల్ 19న సదరు మొత్తాన్ని అందుకున్నాడు.

# వామ్మో వచ్చే 5 ఏళ్లలో బంగారం ధర అంత పెరుగుతుందా ఈ లెక్కలు చూస్తే మైండ్ బ్లాంకే..



బంగారం అంటే భారతీయులకు ఆదుకునే నిజమైన నేస్తం. ప్రస్తుతం బంగారం ధరలు కొంత తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకుంటున్న సామాన్యులకు.. డాయిష్ బ్యాంక్ షాకింగ్ నివేదిక ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం పెరగబోతోందన్న అంచనాలు గుబులు రేపుతున్నాయి. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. బంగారం.. భారతీయులకు కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, ఒక సురక్షితమైన పెట్టుబడి. గత కొన్ని నెలలుగా ఒక నిర్దిష్ట పరిధిలోనే కదులుతున్న బంగారం ధరలు, త్వరలోనే రాకెట్ వేగంతో దూసుకెళ్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జర్మనీకి చెందిన అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంక్ డాయిష్ బ్యాంక్ విడుదల చేసిన తాజా నివేదిక ఇప్పుడు ప్రపంచ మార్కెట్లలో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది జనవరి వరకు ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టించిన బంగారం ధరలు, ఆ తర్వాత కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం చెన్నై మార్కెట్‌లో 8 గ్రాములు బంగారం ధర రూ.1.20 లక్షల లోపే ఉంది. అయితే ఇది కేవలం తుఫాను ముందు వచ్చే నిశబ్దం మాత్రమేనని డాయిష్ బ్యాంక్ అంచనా వేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆ బ్యాంక్ విశ్లేషించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ బంగారం ధర సుమారు 4,600 డాలర్లుగా ఉంటే, అది ఐదేళ్లలో 8,000 డాలర్లకు చేరుకుంటుందని ఈ నివేదిక సారాంశం. ఈ లెక్కన మన దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.15, 093 ఉండగా, అది భవిష్యత్తులో రూ. 25,000 వరకు వెళ్లవచ్చు. అంటే ఒక 8 గ్రాములు బంగారం ధర రూ. 2 లక్షల భారీ మైలురాయిని చేరుకోవడం ఖాయమని తెలుస్తోంది.

**ధరలు ఎందుకు పెరుగుతాయి?**

కేంద్ర బ్యాంకుల బంగారు వేట

ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు తమ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటాను భారీగా పెంచుకోనున్నాయి. ప్రస్తుతం ఉన్న 30శాతం నుండి 40శాతం వరకు నిల్వలను పెంచుకోవాలని బ్యాంకులు భావిస్తున్నాయి. దీనివల్ల మార్కెట్‌లో బంగారం కొనుగోళ్లు విపరీతంగా పెరిగి, ధరలకు రెక్కలు వస్తాయి.

**డాలర్‌కు ప్రత్యామ్నాయంగా..**

అమెరికా వంటి దేశాలు విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుండి రక్షణ పొందేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాయి. అమెరికా డాలర్ నిల్వలను 60శాతం నుండి 40శాతంకి తగ్గించుకుని, ఆ నిధులతో సురక్షితమైన బంగారాన్ని కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నాయి.

**కొత్త దేశాల మధ్య పోటీ**

గతంలో కేవలం భారత్, చైనా, రష్యా, టర్కీలు మాత్రమే బంగారం కొనుగోళ్లలో ముందుండేవి. కానీ ఇప్పుడు కజకిస్తాన్, సౌదీ అరేబియా, ఖతార్ వంటి దేశాలు కూడా భారీ ఎత్తున బంగారాన్ని నిల్వ చేయడం ప్రారంభించాయి. ఈ కొత్త దేశాల పోటీ కూడా ధరల పెరుగుదలకు ప్రధాన కారణం కానుంది.కాగా అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్థిక మార్పుల దృష్ట్యా, బంగారం వైపు ప్రపంచం మొత్తం చూపు సారిస్తోంది. ఐదేళ్లలో బంగారం ధర 80శాతం పెరుగుతుందన్న అంచనాలు నిజమైతే, సామాన్యులకు పసిడి ఆభరణాలు మరింత భారమయ్యే అవకాశం ఉంది. కానీ పెట్టుబడి కోణంలో చూసే వారికి మాత్రం ఇది ఒక గొప్ప అవకాశంగా మారనుంది.

## సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ నుంచి ముందుగానే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా? రూల్స్ ఇవే!




కూతురి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) అత్యంత ప్రజాదరణ పొందింది. మెచ్యూరిటీకి ముందే డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చా అనేది ప్రధాన సందేహం. బాలికకు 18 ఏళ్లు నిండాక, ఉన్నత విద్య కోసం ఖాతాలోని 50 శాతం వరకు పాక్షికంగా తీసుకోవచ్చు. వివాహం లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఖాతా ముందస్తుగా మూసివేయవచ్చు. కూతురి భవిష్యత్తు కోసం పొదుపు చేయాలనుకునే కుటుంబాల్లో సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వ పథకాలలో ఒకటిగా కొనసాగుతోంది. అధిక వడ్డీ రేట్లు, పన్ను మినహాయింపులు, దీర్ఘకాలిక భద్రత కారణంగా చాలా మంది తల్లిదండ్రులు ఈ పథకాన్ని ఎంచుకుంటున్నారు. అయితే చాలామందికి ఉండే ప్రధాన సందేహం, మెచ్యూరిటీకి ముందే డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చా? అంటే అవును చేసుకోవచ్చు. కానీ కొన్ని ప్రత్యేక నిబంధనలకు లోబడి మాత్రమే చేసుకోవడానికి అనుమతి ఉంది. సాధారణంగా ఎస్ఎస్‌వై ఖాతా 21 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. ఈ కాలానికి ముందు పూర్తిగా డబ్బు తీసుకోవడానికి అనుమతి ఉండదు. ఎందుకంటే ఈ పథకం దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించేలా రూపొందించబడింది. అయితే బాలికకు 18 ఏళ్లు పూర్తైన తర్వాత, ఖాతాలోని మొత్తం బ్యాలెన్స్‌లో 50 శాతం వరకు పాక్షిక ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. ఇది ప్రధానంగా ఉన్నత విద్య ఖర్చుల కోసం ఉపయోగించేందుకు మాత్రమే. కళాశాల ఫీజులు, అడ్మిషన్ ఖర్చులు వంటి అవసరాల కోసం ఈ మొత్తాన్ని తీసుకోవచ్చు. ఈ సందర్భంలో విద్యాసంస్థ అడ్మిషన్ పత్రాలు లేదా ఫీజు వివరాలు సమర్పించాల్సి రావచ్చు. ఇక కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఖాతాను ముందుగానే మూసివేయడానికి కూడా అనుమతి ఉంది. బాలికకు 18 ఏళ్ల తర్వాత వివాహం జరిగితే ఖాతాను మూసివేయవచ్చు. అలాగే ఖాతాదారురాలి మరణం లేదా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల వంటి అసాధారణ పరిస్థితుల్లో కూడా ముందస్తు ముగింపుకు అనుమతి లభించవచ్చు. అయితే 18 ఏళ్లు రాకముందు సాధారణ అవసరాల కోసం డబ్బు విత్‌డ్రా చేసుకోవడం సాధ్యం కాదు. బ్యాంకులు, పోస్టాఫీసులు ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తాయి. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎస్ఎస్‌వైను ఒక దీర్ఘకాలిక లక్ష్య పెట్టుబడిగా మాత్రమే చూడాలి. పిల్లల ఉన్నత విద్య లేదా వివాహం వంటి భవిష్యత్ అవసరాల కోసం దీనిని ఉపయోగించడం ఉత్తమం. రోజువారీ అవసరాలు లేదా అత్యవసరాల కోసం అయితే ఇతర లిక్విడ్ పెట్టుబడి మార్గాలను కూడా కలిపి ఉంచడం మంచిదని వారు సూచిస్తున్నారు.

## సూపర్ గుడ్‌న్యూస్ వడ్డీ లేని రుణాలు!
## ఏ బ్యాంక్‌లో ఎవరికి ఇస్తున్నారంటే?




IDFC ఫస్ట్ బ్యాంక్, చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌ల కోసం 'బిజినెస్ మల్టిప్లయర్ మెటల్ క్రెడిట్ కార్డ్'ను ప్రవేశపెట్టింది. ఆధారితమైన ఈ కార్డు, వ్యాపార ఆర్థిక నిర్వహణను సులభతరం చేస్తుంది. కార్డ్‌పై వ్యాపార పేరు ముద్రణ, 0 శాతం ఫారెక్స్ మార్కప్, 45 రోజుల వడ్డీ లేని క్రెడిట్, రివార్డ్ పాయింట్లు వంటి ప్రయోజనాలున్నాయి. చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి వృత్తిదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకునిఫస్ట్ బ్యాంక్ కొత్తగా బిజినెస్ మల్టిప్లయర్ మెటల్ క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఆధారంగా పనిచేసే ఈ ప్రీమియం మెటల్ కార్డ్‌ను ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న వ్యాపారాలకు ఆర్థిక నిర్వహణ సులభం చేయడానికి రూపొందించినట్లు బ్యాంక్ తెలిపింది. చాలా మంది వ్యాపార యజమానులు ఇప్పటికీ వ్యక్తిగత కార్డులతోనే వ్యాపార ఖర్చులు నిర్వహిస్తుండటంతో, వ్యక్తిగత, వ్యాపార లావాదేవీల మధ్య గందరగోళం ఏర్పడుతోంది. ఈ సమస్యను తగ్గించేందుకు కొత్త కార్డులో కార్డుదారుడి పేరుతో పాటు వ్యాపార పేరును కూడా ముద్రించే సదుపాయం కల్పించారు. దీనివల్ల వ్యాపార గుర్తింపు మరింత ప్రొఫెషనల్‌గా కనిపించడంతో పాటు ఖర్చుల ట్రాకింగ్ కూడా సులభమవుతుంది. ఈ కార్డు ద్వారా ఆఫీస్ సామాగ్రి కొనుగోలు, డిజిటల్ మార్కెటింగ్ ఖర్చులు, సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌లు, వ్యాపార ప్రయాణాలు, అంతర్జాతీయ చెల్లింపులు, ఉద్యోగుల ఖర్చులు వంటి వ్యాపార అవసరాలను నిర్వహించవచ్చు. అలాగే 45 రోజుల వరకు వడ్డీ లేని క్రెడిట్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. అంతర్జాతీయ లావాదేవీలపై 0 శాతం ఫారెక్స్ మార్కప్ ఉండటం ఈ కార్డుకు మరో ప్రధాన ఆకర్షణ. విదేశీ చెల్లింపులు చేసే వ్యాపారాలకు ఇది అదనపు ప్రయోజనంగా మారనుంది. చెల్లింపులు, వ్యాపార కేటగిరీల ఖర్చులపై ప్రత్యేక రివార్డ్ పాయింట్లు కూడా లభిస్తాయి. ఈ క్రెడిట్ కార్డును పొందడానికి కనీసం రూ.50,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ అవసరం. ఖీణ విలువలో 100 శాతం వరకు క్రెడిట్ పరిమితి ఇస్తామని బ్యాంక్ తెలిపింది. కార్డు జాయినింగ్, వార్షిక రుసుము రూ.1,000 కాగా, ఏడాదిలో రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తే ఈ ఫీజును మాఫీ చేస్తారు. వ్యాపారవేత్తలకు మెరుగైన చెల్లింపు అనుభవం, సౌకర్యవంతమైన నగదు ప్రవాహ నిర్వహణ, బలమైన క్రెడిట్ మద్దతు అందించడమే ఈ కార్డు లక్ష్యమని బ్యాంక్ అధికారులు తెలిపారు.

## విదేశీ మారక నిల్వల్లో భారీ జంప్..
## దేశ ఖజానాలో రూ.60 వేల కోట్లు!




పశ్చిమ ఆసియా సంక్షోభం, ముడి చమురు ధరల పెరుగుదల మధ్య భారత ఆర్థిక వ్యవస్థకు ఊరటనిస్తూ, విదేశీ మారక నిల్వలు ఒకే వారంలో 6.295 బిలియన్ డాలర్లకు పెరిగాయి. మొత్తం నిల్వలు 696.988 బిలియన్ డాలర్లకు చేరాయి. ముఖ్యంగా బంగారు నిల్వలు భారీగా పెరగడం ఈ వృద్ధికి దోహదపడింది. పశ్చిమ ఆసియా సంక్షోభం, పెరుగుతున్న ముడి చమురు ధరలు, విదేశీ మారక ఒత్తిళ్ల మధ్య భారత ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. తాజా గణాంకాల ప్రకారం.. దేశ విదేశీ మారక నిల్వలు ఒకే వారంలో 6 బిలియన్ డాలర్లకు పైగా పెరిగాయి. మే 8తో ముగిసిన వారంలో నిల్వలు 6.295 బిలియన్ డాలర్లు పెరిగి 696.988 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. భారత కరెన్సీ రూపాయిపై ఒత్తిడి కొనసాగుతున్న సమయంలో ఈ పెరుగుదల కీలకంగా మారింది. ఇదే సమయంలో అంతకు ముందు వారంలో విదేశీ మారక నిల్వలు 7.794 బిలియన్ డాలర్లు తగ్గి 690.693 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు ప్రారంభం కావడానికి ముందు, ఫిబ్రవరి చివర్లో భారత విదేశీ మారక నిల్వలు 728.494 బిలియన్ డాలర్ల సర్వకాల గరిష్ట స్థాయిని తాకాయి. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి, చమురు ధరల పెరుగుదల కారణంగా రూపాయి బలహీనపడటంతో డాలర్లను విక్రయిస్తూ మార్కెట్లో జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. =దీ× విడుదల చేసిన వివరాల ప్రకారం విదేశీ మారక నిల్వల్లో కీలక భాగమైన ఫారెన్ కరెన్సీ అసెట్స్ 562 మిలియన్ డాలర్లు పెరిగి 552.387 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇందులో యూరో, పౌండ్, యెన్ వంటి విదేశీ కరెన్సీల విలువ మార్పుల ప్రభావం కూడా ఉంటుంది. ఇక బంగారు నిల్వల విలువ భారీగా పెరగడం ప్రత్యేకంగా గమనార్హం. ఒకే వారంలో భారత బంగారు నిల్వల విలువ 5.637 బిలియన్ డాలర్లు పెరిగి 120.853 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు పెరగడం దీనికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. అదనంగా భారతదేశానికి చెందిన స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 84 మిలియన్ డాలర్లు పెరిగి 18.873 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అలాగే వద్ద భారత రిజర్వ్ స్థానం కూడా 12 మిలియన్ డాలర్లు పెరిగి 4.875 బిలియన్ డాలర్లకు చేరినట్లు వెల్లడించింది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం విదేశీ మారక నిల్వల పెరుగుదల రూపాయి స్థిరత్వానికి, దిగుమతి ఖర్చుల నిర్వహణకు, అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసానికి కీలక మద్దతుగా నిలుస్తుంది.

## షాకింగ్ వీళ్లు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ సరెండర్ చేయాల్సిందే లేదంటే కనెక్షన్ కట్!



మీరు కనెక్షన్ తీసుకునే సమయంలో చెల్లించిన సిలిండర్ మరియు రెగ్యులేటర్ తాలూకు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని గ్యాస్ ఏజెన్సీ మీకు తిరిగి ఇచ్చేస్తుంది. బకాయిలు లేదా పరికరాలు పాడైపోతే మినహాయింపులు పోను మిగిలిన మొత్తం మీ బ్యాంక్..ప్రస్తుతం అంతర్జాతీయంగా పశ్చిమ ఆసియాలో ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా వివాదాల వల్ల చమురు, గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం సరికొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం ప్రభుత్వం "ఒకే ఇల్లు ఒకే గ్యాస్ కనెక్షన్" విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది. మీ ఇంట్లో గనుక పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్ ఉంటే, మీరు ఖచ్చితంగా మీ వద్ద ఉన్న డొమెస్టిక్ ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ను (ఇండేన్, హెచ్‌పీ లేదా భారత్ గ్యాస్ ఏదైనా సరే) సరెండర్ చేయాల్సి ఉంటుంది. ఒకే ఇంట్లో రెండు రకాల గ్యాస్ కనెక్షన్లు ఉండటాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఇలా చేయడం ద్వారా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడం, సబ్సిడీ దుర్వినియోగాన్ని ఆపడం, నిజంగా గ్యాస్ సిలిండర్ అవసరమున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

### ఎవరి గ్యాస్ కనెక్షన్ కట్ అవుతుంది?

ఉన్న ఇళ్లు: మార్చి 24, 2026 నాటి ప్రభుత్వ నోటీసు ప్రకారం, మీ సొసైటీ లేదా ఇంట్లో పీఎన్‌జీ మౌలిక సదుపాయాలు ఉండి, గ్యాస్ పైప్‌లైన్ వాడుతుంటే.. 90 రోజుల్లోగా (జూన్ 24, 2026 లోపు) ఎల్‌పీజీ సిలిండర్‌ను సరెండర్ చేయాలి. గడువులోగా చేయకపోతే మీ ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా నిలిపివేస్తారు. గ్యాస్ పైప్‌లైన్ వేయడానికి నిరాకరించే లేదా ఆలస్యం చేసే అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు (=ఔూ) ఉంటే, ఆ బిల్డింగ్ మొత్తానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేస్తారు. అలాగే గృహ అవసరాలకు ఇచ్చే (ఞశీఎవర్‌అఎ) సిలిండర్లను కమర్షియల్ వ్యాపారాల కోసం వాడితే తక్షణమే కనెక్షన్ రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

### ఎవరి కనెక్షన్ సురక్షితంగా ఉంటుంది?

మీ ప్రాంతంలో అసలు పీఎన్‌జీపైప్‌లైన్ సదుపాయమే లేకపోతే, మీకు ఈ 3 నెలల గడువు వర్తించదు. మీరు యథావిధిగా సిలిండర్ వాడుకోవచ్చు. గ్రామీణ, పీఎన్‌జీ లేని పట్టణ ప్రాంతాల ప్రజలకు ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా కొనసాగుతుంది (అయితే రీఫిల్లింగ్ బుకింగ్ గ్యాప్ పట్టణాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజులుగా నియంత్రించవచ్చు). మీ ఆధార్ ఆధారిత ఇ-కేవైసీ ప్రక్రియ పూర్తయి ఉంటే మీ కనెక్షన్ సురక్షితంగా ఉంటుంది.

ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ను ఆన్‌లైన్‌లో సరెండర్ చేయడం ఎలా?

వినియోగదారులు ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన అధికారిక MYPNGD పోర్టల్ (https://mypngd.in/) ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా వెరిఫికేషన్, సరెండర్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

వెబ్‌సైట్ విజిట్ చేయండి: మొదట అధికారిక yîuÙ™dÕ{Ù https://mypngd.in/ లోకి వెళ్లాలి.

తర్వాత మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేదా మీ ఎల్‌పీజీ ఐడీ (LPG ID) ని ఎంటర్ చేయండి.

స్క్రీన్‌పై కనిపించే క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి '+వ్ ఎూ' పై క్లిక్ చేయాలి. మొబైల్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయాలి.

సరెండర్ రిక్వెస్ట్: మీ నంబర్‌కు లింక్ అయిన గ్యాస్ కనెక్షన్ వివరాలు అక్కడ కనిపిస్తాయి. అక్కడ డిజిటల్‌గా మీ సరెండర్ అభ్యర్థనను సబ్మిట్ చేయవచ్చు. (ఇండేన్ వినియోగదారులు వారి అధికారిక యాప్/వెబ్‌సైట్ ద్వారా కూడా బర్త్‌డే మరియు రిఫరెన్స్ నంబర్ ఇచ్చి సరెండర్ చేయవచ్చు).

ఆఫ్‌లైన్ ద్వారా గ్యాస్ సిలిండర్ సరెండర్ చేసే విధానం:

మీరు నేరుగా మీ గ్యాస్ ఏజెన్సీ (డిస్ట్రిబ్యూటర్) వద్దకు వెళ్లి కూడా కనెక్షన్ క్లోజ్ చేయవచ్చు.

### కావలసిన పత్రాలు:

ఒరిజినల్ సబ్‌స్క్రిప్షన్ వోచర్ లేదా గ్యాస్ పాస్‌బుక్ (DGCC Booklet).

ఆధార్ కార్డ్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు.

పాన్ కార్డ్ (అవసరమైతే).

డిపాజిట్ డబ్బు రీఫండ్ పొందడానికి బ్యాంక్ ఖాతా వివరాలు.

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్.

లేదా..

మీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసుకు వెళ్లండి.

అక్కడ లభించే LPG Surrender/Closure Form ని పూర్తిగా నింపి సబ్మిట్ చేయండి.

మీ వద్ద ఉన్న ఖాళీ లేదా నిండు గ్యాస్ సిలిండర్, ప్రెజర్ రెగ్యులేటర్ (Regulator) ను ఏజెన్సీకి అప్పగించండి.

రశీదు (Acknowledgement), రీఫండ్ రశీదును తీసుకోండి.

డిస్ట్రిబ్యూటర్ మీకు ఒక టెర్మినేషన్ వోచర్ (Termination Voucher - TV) ఇస్తారు. ఇది ఒక సంవత్సరం పాటు చెల్లుబాటు అవుతుంది (భవిష్యత్తులో మళ్లీ కనెక్షన్ కావాలనుకుంటే ఇది ఉపయోగపడుతుంది).

### సెక్యూరిటీ డిపాజిట్ రీఫండ్ రూల్స్:

మీరు కనెక్షన్ తీసుకునే సమయంలో చెల్లించిన సిలిండర్ మరియు రెగ్యులేటర్ తాలూకు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని గ్యాస్ ఏజెన్సీ మీకు తిరిగి ఇచ్చేస్తుంది. బకాయిలు లేదా పరికరాలు పాడైపోతే మినహాయింపులు పోను మిగిలిన మొత్తం మీ బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంది.

# బంగారం కొనే వారికి సూపర్ గుడ్‌న్యూస్ ..
# భారీగా తగ్గిన ధరలు తులం ఎంతంటే?




అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న ఉద్రిక్తలు, రుపాయి విలువ మారకం నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో ఎప్పికప్పుడూ మార్పులు చేసుకుంటూ ఉంటాయి. తాజాగా శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో స్వల్ప మార్పులు కనిపించాయి. కాబట్టి ప్రస్తుతం మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం, వెండి ధరలు రోజూ ఒకేలా ఉండవు. అంతర్జాతీయ మార్కెట్లలో జరిగే కొన్ని కీలక పరిణామాలు కారణంగా ఈ ధరలు నిరంతరం మారుతూ ఉంటాయి. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ఈ మధ్యకాలంలో కాస్త తగ్గుముఖం పట్టి కొనుగోలు దారులకు స్వల్ప ఊరటను ఇచ్చాయి. కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం, వెండిపనై సుంకాలను పెంచడంతో మరోసారి ఈ ధరలు ఆకాశాన్నంటాయి. ఒకేసారి భారీ మొత్తంలో పెరిగాయి. అయితే ఆ తర్వాత మళ్లీ ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామాల తర్వాత శనివారం ఉదయం 6 గంటలకు దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,900 గా ఉండగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,740 వద్ద కొనసాగుతుంది. ఇక వెండి ధరలు చూసుకుంటే దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,89,900 వద్ద కొనసాగుతుంది. శుక్రవారంతో పోల్చుకుంటే 24 క్యారెట్ల బంగారంపై రూ. 4,420 తగ్గగా, 22 క్యారెట్లపై రూ. 4,050 తగ్గింది. ఇక వెండి విషయానికి వస్తే నిన్నటితో పోల్చుకుంటే కేజీ వెండి ధర ఏకంగా రూ.10,000 తగ్గింది.

తెలుగు రాష్ట్రాల సహా ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్, విజయవాడ: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,900 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,740.

ముంబై: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,900 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,740 ఉంది.

బెంగళూరు: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,900 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,740 ఉంది.

కోల్‌కతా: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,900 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,740 ఉంది.

చెన్నై: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,61,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,47, 640 ఉంది.

ఢిల్లీ: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,58,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,890 ఉంది.

వెండి వివరాలు

ఇక దేశీయ మార్కెట్‌లో తెలుగు రాష్ట్రాల్లో వెండి ధరలు చూసుకుంటే.. ఇది కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. నిన్నిటితో పోల్చుకుంటే ఇవాళ ఉదయం 6 గంటల వరకు కేజీ వెండి ధర రూ.10వేలు తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, కేరళలలో కిలో వెండి ధర రూ.3,04,900 గా ఉంటే.. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కోల్‌కతాలలో కిలో వెండి ధర రూ.2,89,900 వద్ద కొనసాగుతోంది.

## రైల్వే ప్రయాణికులకు అదిరిపోయే గుడ్‌న్యూస్..
## ఆ రూట్‌లో వీక్లీ, ప్రత్యేక రైళ్లు ఇదిగో పూర్తి వివరాలు

రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు రైల్వేశాఖ తీపి కబురు అందించింది. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పలు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించింది. తిరుపతికి రాకపోకలు సాగించేందుకు వీలుగా పలు రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ నెలలోనే ప్రారంభమయ్యాయి. అలాగే వేసవి ప్రత్యేక రైళ్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. విశాఖపట్నం -- కొల్లాం వీక్లీ ఎక్స్‌ప్రెస్ (18501 / 18502) :18501 నెంబర్ గల విశాఖపట్నం కొల్లాం వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి మంగళవారం ఉదయం 8:20 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి, అదే రోజు రాత్రి 9:25 గంటలకు రేణిగుంటకు చేరుకుంటుంది. అక్కడ నుంచి తమిళనాడు మీదుగా బుధవారం మధ్యాహ్నం 2:50 గంటలకు కేరళలోని కొల్లాం చేరుకుంటుంది. ఇక 18502 నెంబర్ గల మరో రైలు అదే రోజు (బుధవారం) సాయంత్రం 5:20 గంటలకు ఈ రైలు కొల్లాం నుంచి బయల్దేరి, తమిళనాడు మీదుగా గురువారం ఉదయం 10:15 గంటలకు రేణిగుంటకు చేరుకుంటుంది. అక్కడ నుంచి ప్రయాణించి అదే రోజు రాత్రి 11:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇప్పటివరకు రద్దీకి అనుగుణంగా (స్పెషల్ రైలుగా) నడిచిన ఈ రైలు, ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా ఈ నెల 12వ తేదీ నుంచి రాకపోకలు సాగిస్తోంది.

### తిరుపతి ఛాప్రా ప్రత్యేక రైలు (07443 / 07444)

07443 నెంబర్ గల తిరుపతి ఛాప్రా ప్రత్యేక రైలు ఈ ప్రత్యేక రైలు తిరుపతి నుంచి బయల్దేరి కర్నూలు, నిజామాబాద్, నాందేడ్, అకోలా, భోపాల్, కాన్పూర్, లక్నో, అయోధ్య మీదుగా ఛాప్రా చేరుకుంటుంది. అలాగే 07444గల మరో రైలు తిరుగు ప్రయాణంలో ఛాప్రా నుంచి బయల్దేరి, వచ్చిన మార్గంలోనే తిరిగి తిరుపతికి చేరుకుంటుంది.

### తిరుపతి పండరీపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17437 / 17438)



17437 నెంబర్ గల తిరుపతి పండరీపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి శనివారం సాయంత్రం 4:00 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి కర్నూలు, సికింద్రాబాద్, బీదర్, లాతూర్ మీదుగా ఆదివారం సాయంత్రం 7:00 గంటలకు పండరీపూర్ చేరుకుంటుంది. అలాగే 17438 నెంబర్ గల అదే రోజు (ఆదివారం) రాత్రి 8:00 గంటలకు పండరీపూర్ నుంచి బయల్దేరి, వచ్చిన మార్గంలోనే ప్రయాణిస్తూ సోమవారం రాత్రి 11:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.ఇప్పటివరకు రద్దీకి అనుగుణంగా నడిచిన ఈ రైలు, ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలుగా ఈ నెల 16వ తేదీ నుంచి నడవనుంది.

### నాందేడ్ తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17633 / 17634)

17633 నెంబర్ గల నాందేడ్ తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి శనివారం సాయంత్రం 4:45 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి నిజామాబాద్, వరంగల్, విజయవాడ మీదుగా ఆదివారం మధ్యాహ్నం 12:20 గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. అలాగే 17634 నెంబర్ గల మరో రైలు అదే రోజు (ఆదివారం) రాత్రి 7:45 గంటలకు తిరుచానూరు నుంచి బయల్దేరి, వచ్చిన మార్గంలోనే ప్రయాణిస్తూ సోమవారం సాయంత్రం 6:20 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఇప్పటివరకు రద్దీకి అనుగుణంగా నడిచిన ఈ రైలు, ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా ఈ నెల 9వ తేదీ నుంచి నడుస్తోంది.

### జాల్నా తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17637 / 17638)

17637 నెంబర్ గల జాల్నా తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి సోమవారం ఉదయం 7:00 గంటలకు జాల్నా నుంచి బయల్దేరి లాతూర్, బీదర్, లింగంపల్లి, నల్గొండ, గుంటూరు, నెల్లూరు మీదుగా మంగళవారం మధ్యాహ్నం 12:00 గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. అలాగే 17638 నెంబర్ గల మరో రైలు అదే రోజు (మంగళవారం) మధ్యాహ్నం 3:15 గంటలకు తిరుచానూరు నుంచి బయల్దేరి, వచ్చిన మార్గంలోనే ప్రయాణిస్తూ బుధవారం రాత్రి 9:00 గంటలకు జాల్నాకు చేరుకుంటుంది. ఇప్పటివరకు రద్దీకి అనుగుణంగా నడిచిన ఈ రైలు, ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా ఈ నెల 11వ తేదీ నుంచి నడుస్తోంది.

## భారీగా పతనమవుతున్న బంగారం, వెండి ధరలు. ఒక్క రోజులోనే భారీగా తగ్గింపు!

మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రపంచ మార్కెట్‌లో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపినప్పుడు బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని సందర్భాల్లో మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగితే ధరలు తగ్గే..



మహిళలకు మంచి రోజులు వస్తున్నాయి. రానున్నది పెళ్లిళ్ల సీజన్. ఇప్పటికే బంగారం, వెండి ధరలు మండిపోతున్న తరుణంలో వినియోగదారులు సతమతమవుతున్నారు. తాజాగా మహిళలకు బంగారం ధరలు శుభవార్త అందించాయి. ధరలు భారీగా దిగి వస్తున్నాయి. ఇటీవల తులం బంగారం ధర రూ.2 లక్షల వరకు వెళ్లగా, వెండి ధర రూ.4 లక్షలకు వెళ్లింది. ఇప్పుడు ఈ రెండు లోహాల ధరలు క్రమంగా వస్తున్నాయి. తాజాగా మార్చి 6వ తేదీన భారీగా దిగి వచ్చాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఒక్క రోజులోనే ఏకంగా 1,750 రూపాయల వరకు దిగి వచ్చింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాములపై ఒక్క రోజులోనే 1600 వరకు దిగి వచ్చింది. ధరలు తగ్గిన తర్వాత 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,61,130 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,47,700 వద్ద కొనసాగుతున్నాయి. నిన్నటి ధరలను పరిశీలిస్తే 24,22 క్యారెట్ల 10 గ్రాముల ధరలు వరుసగా 1,62,880, 1,49,300 వద్ద ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,61,130 ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,47,700 వద్ద కొనసాగుతున్నాయి.ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా ఒక్క రోజులోనే భారీగా తగ్గుముఖం పట్టింది. కిలో వెండి ధర నిన్న అంటే మార్చి 5వ తేదీన రూ.2,95,000 వద్ద ఉండగా, ఈ రోజు అంటే మార్చి 6వ తేదీన రూ.2,90,000 వద్ద కొనసాగుతోంది. అంటే ఒక్క రోజులోనే కిలోపై ఏకంగా 5000 రూపాయల వరకు దిగి వచ్చింది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రపంచ మార్కెట్‌లో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపినప్పుడు బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని సందర్భాల్లో మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగితే ధరలు తగ్గే పరిస్థితి కూడా ఉంటుంది. ఇటీవల గ్లోబల్ మార్కెట్ ప్రభావంతో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగిన తర్వాత ప్రస్తుతం కొంత మేర తగ్గుదల కనిపిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. మీరు బంగారం, వెండి తాజా ధరల గురించి తెలుసుకోవాలనుకుంటే 8955664433 అనే మొబైల్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## జియోలో 200 రోజుల కంటే ఎక్కువ వ్యాలిడిటీ అందించే ప్లాన్‌ల గురించి మీకు తెలుసా

జియోలో 200 రోజుల కంటే ఎక్కువ వ్యాలిడిటీ అందించే ప్లాన్‌ల గురించి మీకు తెలుసా ఈ జియో ప్లాన్స్ 200 నుంచి 336 రోజుల చెల్లుబాటుతో వచ్చేవి ఉన్నాయి. 336 రోజులు అంటే మీకు పూర్తి 11 నెలల చెల్లుబాటు...




మీరు తరచుగా రీఛార్జ్‌లను నివారించాలనుకుంటే, 200 రోజులు లేదా అంతకంటే ఎక్కువ చెల్లుబాటుతో ప్రీపెయిడ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే రిలయన్స్ జియో ప్రస్తుతం అనేక ప్రీపెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ దీర్ఘకాలిక ప్లాన్‌లు వాయిస్-ఓన్లీ యూజర్లు, అధిక-డేటా యూజర్లు, 5+, ాఱ సబ్‌స్క్రిప్షన్‌లను కోరుకునే వారికి ఎంపికలతో విభిన్న అవసరాలకు అనుగుణంగా రూపొందించారు. 200 రోజుల కంటే ఎక్కువ చెల్లుబాటుతో రిలయన్స్ జియో ప్రీపెయిడ్ ప్లాన్‌ల పూర్తి వివరాలను తెలుసుకుందాం..

జియో రూ.1748 ప్రీపెయిడ్ ప్లాన్

ఈ జియో ప్లాన్ 336 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. అంటే మీకు పూర్తి 11 నెలల చెల్లుబాటు లభిస్తుంది. ఇంటర్నెట్ డేటా అవసరం లేని, కాలింగ్ కోసం మాత్రమే తమ నంబర్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకునే వినియోగదారులకు ఈ రూ.1748 ప్రీపెయిడ్ ప్లాన్ అనువైనది. ఇది అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ కాలింగ్, మొత్తం 3600 ాఎీలను అందిస్తుంది. ఇది పూర్తిగా వాయిస్-ఓన్లీ ప్లాన్ అని గమనించాలి. అంటే ఇది ఎటువంటి మొబైల్ డేటాను అందించదు. అయితే వినోదం కోసం, ఇది జియోటీవీ, 50+దీ జియోఏఐక్లౌడ్ క్లౌడ్ స్టోరేజ్‌కు యాక్సెస్‌ను అందిస్తుంది. ఈ ప్లాన్ సీనియర్ సిటిజన్లకు లేదా సెకండరీ నంబర్‌ను ఉపయోగించే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిరూపించవచ్చు.

రూ.2025 ప్రీపెయిడ్ ప్లాన్:

జియో రూ.2025 ప్రీపెయిడ్ ప్లాన్ 200 రోజుల చెల్లుబాటుతో వస్తుంది.మొత్తం 500+దీ డేటాను అందిస్తుంది. వినియోగదారులు రోజుకు 2.5+దీ హై-స్పీడ్ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ాఎీ సందేశాలను పొందుతారు. రోజువారీ డేటా పరిమితిని చేరుకున్న తర్వాత వేగం పడిపోతుంది. అయితే అర్హత కలిగిన వినియోగదారులు అపరిమిత 5+ డేటాను పొందుతారు. ఈ ప్లాన్ అతిపెద్ద హైలైట్ దాని ప్రత్యేక డిజిటల్ ప్రయోజనాలు. ఇందులో కొత్త కనెక్షన్‌లపై 2 నెలల ఉచిత జీఅశీఎశీఎవ ట్రయల్, 3 నెలల మొబైల్ లేదా టీవీ ఉచిత స్టోరేజీ, 18 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వినియోగదారుల కోసం 18 నెలల ప్లాన్ ఉన్నాయి. ఈ ప్లాన్ విలువ సుమారు రూ.35,100 ఉంటుందని అంచనా.

రూ.3599 ప్రీపెయిడ్ ప్లాన్

జియో రూ.3599 ప్రీపెయిడ్ ప్లాన్ ఒకేసారి ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ చేసుకోవాలనుకునే, ప్రతిరోజూ చాలా డేటాను ఉపయోగించాలనుకునే వినియోగదారులకు అనువైనది. ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటును కలిగి ఉంటుంది. మొత్తం 912.5+దీ డేటాను లేదా రోజుకు 2.5 హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. అదనంగా ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ాఎీలను అందిస్తుంది. రోజువారీ డేటా పరిమితిని చేరుకున్న తర్వాత ఇంటర్నెట్ వేగం 64ఖఎజాంకి తగ్గిపోతుంది. అర్హత కలిగిన సబ్‌స్క్రైబర్లు ఈ ప్లాన్‌తో అపరిమిత 5+ డేటా నుండి కూడా ప్రయోజనం పొందుతారు. అదనపు ప్రయోజనాలలో జియో ఫైనాన్స్‌లో 2% అదనపు బంగారం, కొత్త కనెక్షన్‌లపై 2 నెలల ఉచిత జియోహోమ్ ట్రయల్, 3 నెలల జియోహాట్‌స్టార్ మొబైల్ లేదా టీవీ సబ్‌స్క్రిప్షన్, జియోఐక్లౌడ్‌లో 50 ఉచిత నిల్వ ఉన్నాయి. 18 నెలల ప్రో ప్లాన్‌లో గూగుల్ జెమిని కూడా ఉంది.

జియో రూ.3999 ప్రీపెయిడ్ ప్లాన్:

జియో రూ.3999 ప్రీపెయిడ్ ప్లాన్ కూడా 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. మొత్తం 912.5 డేటాను లేదా రోజుకు 2.5 డేటాను అందిస్తుంది. కాలింగ్, ాఎీ ప్రయోజనాలు అలాగే ఉంటాయి. అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 హై-స్పీడ్ డేటా అయిపోయిన తర్వాత వేగం పడిపోతుంది. అలాగే అర్హత కలిగిన వినియోగదారులు అపరిమిత 5+ డేటాను పొందుతారు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## ఏటీఎం కార్డులు వాడేవారికి షాకింగ్ న్యూస్.. కొత్త విత్ డ్రా రూల్స్.. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి..

తమ బ్యాంక్ ఏటీఎం కార్డులు వినియోగించేవారికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ షాకిచ్చింది. డెబిట్ కార్డుల విత్ డ్రా పరిమితిని సగానికి సగం తగ్గించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ కొత్త మార్పులు అమల్లోకి వచ్చేస్తాయి. ఈ మేరకు పీఎన్‌బీ ఓ ప్రకటన విడుదల చేసింది.

డెబిట్ కార్డు వినియోగదారులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బిగ్ షాకిచ్చింది. ఏటీఎం కార్డుల విత్ డ్రా పరిమితిని భారీగా తగ్గించింది. ఏటీఎం నుంచి విత్ డ్రాలకు సంబంధించి రోజువారీ లిమిట్‌ను ఒకేసారి తగ్గించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిమితిలో 50 శాతం కోత విధించింది. కస్టమర్ల భద్రతను మెరుగుపర్చడంతో పాటు రిస్క్ నియంత్రణను బలోపేతం చేయడం, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వెల్లడించింది. పీఎన్‌బీ డెబిట్ కార్డులు వాడేవారికి ఇది పెద్ద షాక్‌గా చెప్పవచ్చు. కొత్త ఏటీఎం కార్డుల రూల్స్ గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

రూ.50 వేలకు తగ్గింపు

ఇప్పటివరకు ఒక రోజులో ఏటీఎం కార్డ్ నుంచి

# గుమ్మడికాయ చేసే మేలెంతో తెలుసా

గుమ్మడికాయలో పోషకాలు అనేకం - ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్ని లాభాలు ఉన్నాయంటున్న నిపుణులు



గుమ్మడికాయ అనగానే హల్వా, పప్పు, సాంబార్, వడియాలు, సూప్ చేసుకోవడానికో ఉపయోగిస్తాం. కానీ, దీనివల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇందులో మినరల్స్, విటమిన్స్, ఫైబర్ అధికంగా ఉంటాయని చెబుతున్నారు. ఈ క్రమంలో గుమ్మడికాయ వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!

కంటి ఆరోగ్యం :

క్యారెట్లు, ఆకుకూరలు, చిలగడదుంపల్లో మాదిరిగానే గుమ్మడికాయలోనూ బీటా కెరొటిన్ పుష్కలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేసే ఇది శరీరంలోకి చేరుకున్న తర్వాత విటమిన్ ా రూపంలోకి మారిపోతుందని అధ్యయనం పేర్కొంది. విటమిన్‌ా దృష్టిని కాపాడటానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి , ఆరోగ్యకరమైన చర్మం, ఎముకలను నిర్వహించడానికి, కణాల పెరుగుదల, విభజనను నియంత్రించడానికి సహాయపడుతుందని తెలిపింది. ఇది గుండె జబ్బులు, కొన్ని క్యాన్సర్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని చెబుతుంది. అరకప్పు గుమ్మడి ముక్కలతోనే మనకు రోజుకు అవసరమైన విటమిన్‌ా లభిస్తుందని సూచిస్తున్నారు. 'కళ్లు తిరగడం, తలనొప్పి'గా ఉంటోందా - మీరూ ఈ తప్పు చేస్తున్నారేమో చెక్ చేసుకోండి!

క్యాన్సర్ నివారణ :

గుమ్మడికాయ గింజల్లో డయాబెటిస్ నిరోధక, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో గుమ్మడికాయ గింజలలో లభించే జింక్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, సెలీనియం మూలకాలు వాటిని పోషక శక్తి కేంద్రంగా, ఆర్థరైటిస్, వాపు, ప్రోస్టేట్ క్యాన్సర్ లకు నివారణగా పనిచేస్తుందని చీఫ్అశీఋఖ్రీ ాఋఎత్తీఖితీఎ శీట వీవసఋఅషఋఅవ అధ్యయనం పేర్కొంది.

హైబీపీ అదుపులో :

గుమ్మడికాయలోని పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటుని అదుపులోకి తీసుకొస్తుందంటున్నారు నిపుణులు. తద్వారా పక్షవాతం, గుండె సమస్యలు తగ్గుముఖం పడతాయని చెబుతున్నారు. అంతేకాదు, ఎముక సాంద్రత కూడా మెరుగవుతుందట. గుమ్మడికాయ గింజలలో లభించే అధిక మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాల వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, అధిక రక్త చక్కెర ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఱఅఱఎ అధ్యయనం పేర్కొంది.

బరువు నియంత్రణ :

గుమ్మడిలో ఫైబర్ అధికంగా, కేలరీలు తక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో తయారు చేసిన ఆహార పదార్థాలను కొద్దిగా తీసుకున్నా వెంటనే కడుపు నిండిన భావన కలుగుతుందని పేర్కొంటున్నారు. ఫలితంగా, బరువు నియంత్రణలో ఉంటుందని, డైట్ ఉన్నవారూ దీన్ని తినొచ్చని సూచిస్తున్నారు. అలాగే, మలబద్ధకం కూడా దూరమవుతుందని తెలియజేస్తున్నారు.

మంచి నిద్ర :

గుమ్మడి గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో అమ్లం ఉంటుందట. ఇది శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్ వంటి నిద్ర హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పడుకునే ముందు కొన్ని గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత పెరుగుతుందని సూచిస్తున్నారు.

రోగనిరోధక శక్తి బలోపేతం : రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలు గుమ్మడిలో పుష్కలంగా ఉంటాయి. ఈ క్రమంలో బీటా కెరొటిన్ తో పాటు విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్ , ఫోలేట్ కూడా గుమ్మడిలో ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఫలితంగా, వైరల్ ఇన్ ఫెక్షన్లు, జలుబు, ఫ్లూపై పోరాడే శక్తి శరీరానికి లభిస్తుందని చెబుతున్నారు.

అందానికీ మంచివట! :

గుమ్మడిలో ఉండే విటమిన్ సి కొలాజెన్ ను ఉత్పత్తి చేసేందుకు తోడ్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది సూర్యుడి యూవీ కిరణాల నుంచి కాపాడుతుందని తెలియజేస్తున్నారు. గుమ్మడికాయ తినడం ఆరోగ్యానికి మంచిదే, కానీ అలర్జీ ఉన్నవారు తీసుకోకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. అతిగా తీసుకున్నా శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుందని హెచ్చరిస్తున్నారు. క్యాండీలు, కేక్, ఫిల్లింగ్స్ లోనూ గుమ్మడికాయని వాడతారని, అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## దేశంలో వేగంగా పెరుగుతున్న బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు.. వెలుగులోకి షాకింగ్ రిపోర్ట్! కారణాలు ఇవే!



ఈ మధ్య కాలంలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. లాన్సెట్ ఆంకాలజీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం 2050 నాటికి దేశంలో సుమారు 4.5 మిలియన్ల మంది మహిళలు ఈ క్యాన్సర్‌ను బారీన పడే అవకాశం ఉందని పేర్కొంది. కాబట్టి ఈ బ్రెస్ట్ క్యాన్సర్ ఎలా వస్తుంది. ఈ కేసులు పెరగడానికి గల కారణాలేంటో, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

రోజురోజుకూ దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్ ఒక పెద్ద ఆందోళనగా మారుతోంది. దేశంలో ఈ క్యాన్సర్ కేసులు శర వేగంగా పెరుగుతున్నాయి. రీసెంట్‌గా రిలీజైన ఓ అంతర్జాతీయ అధ్యయనం ప్రకారం, గతంతో పోల్చుకుంటే గత మూడు దశాబ్దాలలో దేశ వ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ బాధితుల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే కేవలం ఒకప్పుడు పెళ్లైన వారిలో మాత్రమే కనిపించే ఈ వ్యాధి ఇప్పుడు యువతుల్లో కూడా కనిపిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. ఈ కేసులు పెరుగుదల ఇలానే కొనసాగితే 2050 నాటికి దేశంలో సుమారు 4.5 మిలియన్ల మంది మహిళలు ఈ క్యాన్సర్‌ను బారీన పడే అవకాశాలు ఉన్నాయి.దది లాన్సెట్ ఆంకాలజీలో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం.. 1990లో, భారతదేశంలో ప్రతి 100,000 మంది మహిళల్లో 13 మంది రొమ్ము క్యాన్సర్ బారీన పడితే 2024 నాటికి, ఈ సంఖ్య ప్రతి 100,000 మంది మహిళలకు 29.4 కు పెరుగుతుంది, అంటే క్యాన్సర్ కేసులు రెట్టింపు కంటే ఎక్కువ అయ్యాయని తెలుస్తోంది.

యువతులలో కూడా కేసులు పెరుగుతున్నాయి

ఈ అధ్యయనం ప్రకారం, 2023 నాటికి 55 ఏళ్లు పైబడిన మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా కనిపించేవి. ఈ వయసులో ప్రతి లక్ష మంది మహిళలకు సుమారు 161 కేసులు నమోదైతే.. 1990 నుండి 20 మధ్య 54 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో క్యాన్సర్ కేసులు సుమారు 30 శాతం పెరిగాయని కూడా పరిశోధన వెల్లడించింది. ఈ గణాంకాలు 20 నుండి 54 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా ప్రభావితం చేస్తోందని సూచిస్తున్నాయి.

రొమ్ము క్యాన్సన్ వచ్చేందుకు కారణాలు

మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌కు ప్రధాన కారణాలను కూడా ఈ పరిశోధన సంస్థ వెల్లడించింది. సిగరెట్ ధూమపానం, రక్తంలో చక్కెర పెరుగుదల, ఊబకాయం, ఫాస్ట్ ఫుడ్ వినియోగం వంటి పేలవమైన ఆహారపు అలవాట్లు, ఎర్ర మాంసం అధికంగా తీసుకోవడం, జీవనశైలి సరిగా లేకపోవడం వంటి పొగాకు వినియోగం మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని పరిశోధన పేర్కొంది. పరిశోధనలో పాల్గొన్న ఆంకాలజిస్ట్ డాక్టర్ దిను ఆల్ఫోర్డ్ ప్రకారం, ఈ కేసులు ఆందోళనలను పెంచుతున్నాయని అన్నారు. అందువల్ల, రొమ్ము క్యాన్సర్‌ను నివారించడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం.

రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఏం చేయాలి


20 సంవత్సరాల వయస్సు తర్వాత మాత్రమే రొమ్ము క్యాన్సర్ పరీక్ష చేయించుకోండి. రోజూ వ్యాయామం చేయండి మీ ఆహారాన్ని జాగ్రత్తగా చూసుకోండి

పొగాకు, మద్యానికి దూరంగా ఉండండి ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోండి సరైన నిద్రను మెయింటేన్ చేయండి మరిన్ని లైఫ్‌స్టైల్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

## 'రష్యా నుంచి చమురు కొనుగోలు చేసుకోండి'

# భారత్‌కు అమెరికా 30 రోజులు మినహాయింపు

రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్‌కు తాత్కాలిక మినహాయింపు- ఇరాన్ యుద్ధం దృష్ట్యా 30 రోజులు మినహాయింపు ఇచ్చిన అమెరికా- మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ వెల్లడి




రష్యా నుంచి 30 రోజుల పాటు చమురు కొనుగోలు చేసేందుకు అమెరికా, భారత్‌కు తాత్కాలిక మినహాయింపు ఇచ్చింది. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల కారణంగా ఇప్పటికే చమురు, గ్యాస్ ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇంధన సరఫరా వ్యవస్థలో స్థిరత్వాన్ని కొనసాగించడానికి రష్యా చమురు కొనుగోలు చేసేందుకు భారత్‌కు తాత్కాలిక మినహాయింపు ఇస్తున్నట్లు రాసుకొచ్చారు. ఇప్పటికే సముద్రంలో చిక్కుకున్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే కొనుగోళ్లు చేయాలని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టంచేశారు. ఫలితంగా రష్యాకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరదన్నారు. అమెరికాకు భారత్ ముఖ్యమైన భాగస్వామి అని బెసెంట్ వెల్లడించారు. భవిష్యత్తులో అమెరికా ముడిచమురు కొనుగోళ్లను భారత్ పెంచుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఇంధన రవాణాకు తీవ్ర అంతరాయం

2022 నుంచి రష్యా చమురును భారత్ భారీగా దిగుమతి చేసుకుంటోంది. అమెరికా ఆంక్షలు, ఆ దేశంతో ఖరారైన మధ్యంతర వాణిజ్య ఒప్పందం కారణంగా భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను గణనీయంగా తగ్గించింది. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం వాడే చమురులో దాదాపు 88 శాతాన్ని దిగుమతి చేసుకుంటోంది. పెట్రోల్, డీజిల్ తయారీకి అవసరమైన ముడి చమురులో 50 శాతానికిపైగా పశ్చిమాసియా దేశాల నుంచి భారత్‌కు వస్తుంది. అయితే, ఇటీవల ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులకు దిగడం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ నేపథ్యంలో చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఫలితంగా ఇంధన రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 83 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

అమెరికా ఆంక్షలతో రష్యా దిగుమతులకు నో

రష్యాకు చెందిన ప్రధాన చమురు ఎగుమతి కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించగానే భారత్‌లోని పలు రిఫైనరీలు అప్రమత్తమయ్యాయి. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్), మంగళూర్ రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ (ఎంఆర్‌పీఎల్), హెచ్‌పీసీఎల్ - మిట్టల్ ఎనర్జీ (హెచ్‌ఎంఈఎల్) రిఫైనరీలు వెంటనే రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేశాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) లాంటి రిఫైనరీలు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ సైతం గత సంవత్సరం మొదటి పది నెలల పాటు పెద్ద మొత్తంలో రష్యా చమురును కొనుగోలు చేసినా, నవంబరు 20 నుంచి అధికారికంగా రష్యా చమురును కొనడం ఆపేసింది.

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గుముఖం

రష్యా కంపెనీలు రోస్ నెఫ్ట్, లూక్ ఆయిల్‌లపై అమెరికా ఆంక్షలు అమల్లోకి వచ్చాక, ఆ దేశం నుంచి చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గించిందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2025 డిసెంబరులో ప్రతిరోజు సగటున 1.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ కొనుగోలు చేసింది. అంతకుముందు 2023 మే నెలలో రోజుకు 2.1 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ కొనుగోలు చేసేది. ఇక 2026 జనవరి నెలలో రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే తక్కువ చమురును రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసింది. 2022 ఫిబ్రవరిలో రష్యా - ఉక్రెయిన్ యుద్ధం మొదలైన నాటి నుంచి రష్యాపై అమెరికా, ఐరోపా దేశాలు ఆంక్షల పర్వాన్ని కొనసాగిస్తున్నాయి.

# ముంబయిలో షూటింగ్..

## చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టిన ప్రభాస్



'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు.

"నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని.

'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నాను""పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను"

"అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి 'మీరు మాములు వాళ్లు కాదండీ' అన్నాడు" అని ప్రభాస్ గుర్తుచేసుకున్నారు.

'మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.

# రూ.10 కోట్లు చెల్లించండి.. రణ్‌వీర్‌సింగ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ మరోసారి బెదిరింపులు



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ కు వరుస బెదిరింపులు రావడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఉదయం మరోసారి బెదిరింపులు వచ్చాయి. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఓ వ్యక్తి నటుడికి వాయిస్ నోట్ పంపినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. అమెరికాలో రిజిస్టర్ అయిన నంబర్ నుంచి ఈ వాయిస్ నోట్ వచ్చినట్లు సమాచారం. దీనిపై ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంబంధిత అమెరికా దర్యాప్తు సంస్థలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కూడా బాలీవుడ్ ప్రముఖులకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి కొందరు సెలబ్రిటీలకు వాట్సప్‌లో వాయిస్ నోట్ పంపాడు. తన డిమాండ్‌లను అంగీకరించకపోతే సిబ్బంది అందరినీ హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. "మీ మేనేజర్ దగ్గర నుంచి మీ వద్ద పనిచేసే వ్యక్తిగత సిబ్బంది వరకూ అందరి వివరాలు మాకు తెలుసు. వారు కుటుంబాలతో ఎక్కడ నివసిస్తున్నారో కూడా తెలుసు. మా టార్గెట్ వాళ్లే. వాళ్లకు ఏం జరగకముందే మీరు మారండి" అని ఆడియో పంపాడు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో వృషకర్మ




కథానాయకుడు నాగచైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ సినిమాని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఓ గ్లింప్స్ విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు మొదలవ్వగా.. మార్చి తొలివారంలో దీన్ని విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ గ్లింప్స్‌తోనే ఈ చిత్ర కథా ప్రపంచాన్ని.. దాని స్కేల్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయనున్నట్లు తెలుస్తోంది. దీనితోనే విడుదల తేదీపైనా స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలిసింది. చైతన్య ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించనున్నారు. దక్ష అనే ఆర్కియాలజిస్ట్‌గా మీనాక్షి అలరించనుంది. దీనికి అజనీశ్ లోక్‌నాథ్ సంగీతమందిస్తున్నారు.

# మిస్టిక్ థ్రిల్లర్ కథలో!

ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని ఆవిష్కరించే కథ... అందులో అబ్బురపరిచే ఫాంటసీ అంశాలు, భక్తి కోణం, థ్రిల్లింగ్‌గా సాగే కథనం... ఇలాంటి మేళవింపుతో కూడిన మిస్టిక్ థ్రిల్లర్ సినిమాలు ఈ మధ్య ప్రేక్షకుల మనసుల్ని గెలుస్తున్నాయి. 'విరూపాక్ష' మొదలుకొని పలువురు కథానాయకులు ఈ తరహా కథలతో విజయాల్ని సొంతం చేసుకున్నారు. కల్యాణ్‌రామ్ కొత్త సినిమా కూడా మిస్టిక్ థ్రిల్లర్ కథతోనే రూపొందనున్నట్టు తెలుస్తోంది. కల్యాణ్‌రామ్ తదుపరి సినిమా ప్రముఖ రచయిత శ్రీకాంత్ విస్సా దర్శకత్వంలో రూపొందనుంది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమాని పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధమవుతోంది. రచయితగా మంచి పేరున్న శ్రీకాంత్ విస్సా దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిదే. ఆయన విభిన్నమైన మిస్టిక్ థ్రిల్లర్ కథతో, భారీస్థాయి సినిమాని రూపొందించనున్నట్టు తెలుస్తోంది. విజువల్‌గా ప్రత్యేకమైన అనుభూతిని పంచే సినిమాల్ని ఇష్టపడుతున్న ప్రేక్షకుడి అభిరుచుల్ని దృష్టిలో ఉంచుకునే శ్రీకాంత్ విస్సా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు.



# రెండు విధాలుగానూ అవమానాలే!



హిందీ భాషపై మంచి పట్టు ఉన్నప్పటికీ బాలీవుడ్‌లో తన సినీ ప్రయాణం అనుకున్నంత సులభంగా సాగలేదంటోంది హీరోయిన్ రెజీనా. దక్షిణాదికి చెందిన ఈ తార తెలుగు సినిమాలతోపాటు పలు హిందీ, తమిళ చిత్రాలతోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రెజీనా హిందీ చిత్రసీమలోని కెరీర్ గురించి పలు విశేషాలను పంచుకుంది. "నేను దక్షిణ భారత నటిని. అయినప్పటికీ హిందీ చాలా బాగా మాట్లాడేదాన్ని. బాలీవుడ్ కెరీర్ ప్రారంభంలో నాకు కొన్ని సవాళ్లు ఎదురయ్యాయి. చాలామంది నన్ను మాటలతోనే కాదు.. చేతలతోనూ అవమానించిన సందర్భాలున్నాయి. అప్పుడు హిందీ భాషపై నాకున్న పట్టు నన్ను ప్రత్యేకంగా నిలబెట్టింది. కానీ, అలాంటి పరిస్థితుల్లో సినిమాలను ఎంచుకోవడం చాలా కష్టంగా ఉండేది. తక్కువ ప్రాధాన్యత ఉండే పాత్రలు వచ్చేవి. వాటిని చేయడం సులభమే. కానీ, నేను మెయిన్ స్ట్రీమ్ కమర్షియల్ చిత్రాలను చేయాలనుకోవడం లేదు. అందుకని వైవిధ్యంగా ఉండే పాత్రలనే ఎంచుకునేదాన్ని. బాలీవుడ్‌లో అప్పుడు నాకు ఎదురైన పరిస్థితులే ఎప్పటికీ అలానే ఉంటాయని నేను చెప్పను. ఎందుకంటే ఇప్పుడు చాలామంది భాషలతో సంబంధం లేకుండా అన్ని చిత్రపరిశ్రమలలోనూ నటిస్తున్నారు"అని చెప్పుకొచ్చింది. రెజీనా తదుపరి.. అగ్ర కథానాయిక నయనతార నటిస్తున్న 'మూకుతి అమ్మన్ 2' సినిమాలో కనిపించనుంది.



# ఎవరూ ఊహించని పాత్రలో రష్మిక.. వైరలవుతోన్న న్యూస్!

వరుస విజయాలతో అలరిస్తున్నారు నటి రష్మిక. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోతూ మల్టీటాలెంటెడ్ అని నిరూపించుకుంటున్నారు. ఇప్పుడు ఆమె తర్వాత ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కాక్‌టెయిల్ 2' షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ సినిమాలో కృతి సనన్, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి పాత్రల గురించి బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్త అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ చిత్రంలో కృతి రష్మిక స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ట్రయాంగిల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది.

హోమీ అదజానియా దర్శకత్వంలో 'కాక్‌టెయిల్ 2' రానుంది. జనవరి 31న ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. ఇది ఎంతో ప్రత్యేకంగా నిలవనుందని ఆ సందర్భంగా దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. షాహిద్ ఇందులో ఇప్పటివరకూ చూడని పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. 2012లో దీపికా పదుకొణె, దయానా, సైఫ్ అలీఖాన్‌లు నటించిన 'కాక్‌టెయిల్' చిత్రానికి సీక్వెల్‌గా 'కాక్‌టెయిల్ 2' రానుంది.



PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176